

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## 60కి పైగా స్మార్ట్ ఫోన్ తయారీదారులు నావిక్‌కు మద్దతు ఇస్తున్నాయి

**- ఎంపీ వేమిరెడ్డి ప్రశ్నలకు కేంద్రమంత్రి సమాధానం**
**- నావిక్ సేవలను విస్తృతం చేసేందుకు కేంద్రం చేపట్టిన చర్యలపై ఎంపీ ఆరా**



**నెల్లూరు రూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన నావిగేషన్ విత్ ఇండియన్ కాన్స్టెలేషన్ నావిగేషన్ సిస్టమ్ పై నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆరా తీశారు. బుధవారం లోకసభలో ఈ విషయంపై పలు ప్రశ్నలు వేశారు. నావిక్ గురించి ప్రజలకు సరైన అవగాహన కల్పించారా అని అడిగారు. అన్ని ఫోన్‌లకు నావిక్ ఇన్‌బిల్ట్ యాప్‌ను తప్పనిసరి చేయడానికి ప్రభుత్వం చేసిన ప్రయత్నాల వివరాలు కోరారు. నావిక్‌ని జిపిఎస్‌కి ప్రత్యామ్నాయంగా తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్న విధానం వెల్లడించాలని అడిగారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర పబ్లిక్ ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహాయమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. దేశ ప్రజలకు నావిగేషన్ విత్ ఇండియన్ కాన్స్టెలేషన్స్ (నావిక్) వ్యవస్థ గురించి బాగా తెలుసని చెప్పారు. నావిక్‌ను ప్రజలు వేగంగా వినియోగించేలా సహాయపడటానికి ఎల్1 ఫ్రీక్వెన్సీలో కొత్త సిగ్నల్ ప్రవేశపెట్టబడుతోందన్నారు. ప్రస్తుతం దాదాపు 60కి పైగా స్మార్ట్‌ఫోన్‌ల తయారీదారులు నావిక్‌కి మద్దతు ఇస్తున్నాయని వెల్లడించారు. అంతరిక్ష శాఖ వివిధ రంగాలలో నావిక్ వినియోగాన్ని విస్తృతం చేయడంలో నిరంతరం నిమగ్నమై ఉందన్నారు. పైలట్ ప్రాజెక్టులు, దేశంలోని పరిశ్రమలకు సాంకేతిక బదిలీ, సాంకేతిక మద్దతు, టెస్టింగ్ మద్దతు, వినియోగ కార్యక్రమాలు మొదలైన వాటికి సంబంధించిన కార్యకలాపాలను చేపట్టిందన్నారు. జాతీయ అంతర్జాతీయ పరిశ్రమల ప్రమాణాలలో వ్ప్రిదిని చేర్చడానికి అంతరిక్ష శాఖ ప్రయత్నాలు చేసిందని, తద్వారా ఉత్పత్తులు, పరిష్కారాలలో నావిక్‌ని సమర్థవంతంగా, స్థిరంగా, సజావుగా ఉపయోగించే వీలు కలుగుతోందన్నారు.

## కత్తి చూపి బెదిరింపు కేసులో నిందితులు అరెస్టు



**కోవూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త :** కోవూరులోని పడుగుపాడు పంచాయతీకి సంబంధించి ఒక బిల్డర్‌ను కత్తి చూపి బెదిరించిన కేసులో ప్రధాన నిందితురాలు నిడిగుంట అరుణ, ఆమెకు సహకరించిన పల్లం వేణు, అంకెం రాజా, శీరం ఎలీషలను బుధ వారం తెల్లవారుజామున పోలీసులు అద్దంకి టోల్‌ప్లాజా వద్ద అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల సమాచారం మేరకు పడుగుపాడు ప్రాంతానికి చెందిన మునగ వెంకట మురళికృష్ణ మోహన్ వృత్తిరీత్యా బిల్డర్ 2010 సంవత్సరంలో పడుగుపాడు ప్రాంతంలో సాయి ఎన్‌క్లేవ్ పేరుతో 15 ప్లాట్లతో కూడిన ఒక అపార్ట్‌మెంట్‌ను నిర్మించారు. అందులో 14 ప్లాట్లు అమ్ముడు కాగా 503 ప్లాట్‌ను తన దగ్గరే ఉంచుకున్నాడు. 2020 సంవత్సరంలో అదే ప్రాంతానికి చెందిన నిడిగుంట అరుణకు ఆ ప్లాట్‌ను 7500 రూపాయల అద్దెకు ఇవ్వడం జరిగింది. అనంతరం కొద్దిరోజులు అయిన తర్వాత అరుణ ఆ ప్లాట్ తనకే అమ్మాలని అడ్వాన్స్‌గా 3 లక్షలు చెల్లించి మిగిలిన 25 లక్షలను 2023 ఫిబ్రవరి 11వ తేది చెల్లించే విధగా అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. అయితే అప్పటి నుంచి ఆమె అద్దె చెల్లించకుండా డబ్బు కట్టకుండా వెంకట మురళికృష్ణ మోహన్‌ను ఇబ్బంది పెడుతూ వచ్చింది. ఈ మేరకు అతను ఆమెపై కోర్టులో కేసు కూడా వేశాడు. ఈ పరిస్థితుల్లో 2024 నవంబర్ నెల 1వ తేది నిడిగుంట అరుణ తన అనుచరులైన పల్లం వేణు, అంకెం రాజా, శీరం ఎలీషలతో కలిసి వెంకట మురళికృష్ణ మోహన్‌ను బెదిరించి ప్లాట్‌కు సంబంధించి 5 లక్షల రూపాయలు చెల్లించినట్లు ఒక ఒప్పంద పత్రాన్ని రాయించుకుని అతను సంతకం చేయకపోతే చంపేస్తానని వారు బెదిరించారు. ఈ మేరకు వెంకట మురళికృష్ణ మోహన్ కోవూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ సౌజన్య నేతృత్వంలో నెల్లూరు డీఎస్పీ జి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో కోవూరు సీఐ వి. సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఈ కేసులోని నిందితులను బుధవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. ఈ కేసు దర్యాప్తులో ప్రతిభ కనబరిచి సత్వరమే నిందితులను అరెస్టు చేసిన కోవూరు సీఐ, ఎస్సైలను , సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## నవాబ్‌పేట శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయ కమిటీ ఏర్పాటు

**- ధర్మకర్తల మండలి చైర్మన్‌గా కే.వెంకట రమణయ్య**
**- ప్రమాణ స్వీకార మహోత్సవానికి హాజరైన వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి**
**- రూ.55.కోట్లతో ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు**



**నెల్లూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త-విద్య :** నగరంలోని నవాబుపేట నందు వెలిసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సభ్యుల నియామకం బుధవారం జరిగింది. చైర్మన్‌గా కే.వెంకట రమణయ్య ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా నారాయణ విద్యా సంస్థల జనరల్ మేనేజర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి మల్లిఖార్జునరెడ్డి హాజరై సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. దేవస్థానం చైర్మన్‌గా కే.వెంకట రమణయ్య ఎంపిక కాగా వై.నాగేశ్వరమ్మ, టి.శ్రీనివాసులురెడ్డి, వై.మాధవరావు, డి.శివపార్వతి, పి.రాణమ్మ, ఎం.సాయికిరణ్ కుమార్, ఎస్.సత్యానారాయణ తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వమణ అధికారి ఎన్నికైన నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డిమాట్లాడుతూ పురాతన శివాలయంను గతంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణలు సందర్శించి పునర్నిర్మాణాన్ని చేపట్టాలని సంకల్పించారన్నారు. ఇందుకోసం 5 కోటన ల50 లక్షల నిధులను కేటాయించి అభివృద్ధి చేస్తామని తెలిపారన్నారు. త్వరలో అందుకు సంబంధించిన పనులు మొదలు పెట్టనున్నామని సంవత్సరం లోగా పూర్తి చేసి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టనున్నామన్నారు. ఆలయ నూతన కమిటీ సభ్యులు దేవస్థానం అభివృద్ధి కోసం పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దగుమాటిపై హత్యాయత్నానికి పాల్పడిన వారిని శిక్షించాలి

**కావలి, 20 ఆగస్టు ప్రభాత వార్త:** కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పై హత్యాయత్నానికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ నాయుడు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడారు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కి సంబంధించిన జలదంకి మండలం అన్నవరం గ్రామంలోని క్రషర్ నందు కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి సంబంధించిన అనుచరులు డ్రోన్ కెమెరాలు పెట్టి మారణాయుధాలతో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ని హతమార్చాలని రెక్కీ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు ఇలాంటి సంఘటనలు కావలి చరిత్రలో ఎప్పుడు జరగలేదని ఈ విధంగా బీభత్సాలు సృష్టించడం మంచి పద్ధతి కాదని తెలియజేశారు కావలి నియోజకవర్గం ప్రశాంతమైనటువంటిదని గడిచిన సంవత్సర కాలంలో ఎమ్మెల్యే దగుమాటి కావలి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని తెలియజేశారు ఎమ్మెల్యే కి మంచి పేరు ఎక్కడ వస్తుందోనని ఇలాంటి దుర్మార్గాలకు పూనుకోవడం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి మంచి పద్ధతి కాదన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే దగ్గుబాటి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి హత్యాయత్నాలకు పాల్పడుతున్నారని తెలియజేశారు ఎమ్మెల్యే దగుమాటి పై హత్యాయత్నానికి ప్రయత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, ఆగస్టు 20, ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 30257 క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 52.180 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 50, ఎన్ఎఫ్‌సికి 340, పెన్నా డెల్టాకు1000, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 96.700 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

# పరిశ్రమల ఏర్పాటుకు భూములు ఇచ్చిన

## ప్రతి రైతు కుటుంబానికి అండగా ఉంటా : కలెక్టర్ ఆనంద్






**గుడ్లూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు గొప్ప మనసుతో భూములిచ్చిన రైతు కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ రైతులకు భరోసా కల్పించారు. బుధవారం ఉదయం గుడ్లూరు మండలం చేవూరు గ్రామంలో ఇండోసోల్ సోలార్ పరిశ్రమలో స్థానిక యువతకు ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ఆనంద్, సబ్ కలెక్టర్ దామోదర హిమవంశి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

**ఈ సందర్భంగా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ**

రామాయపట్నం పోర్టు ఆధారిత పరిశ్రమలకు భూములిచ్చిన రైతు కటుంబాల్లోని యుతీ యువకులకు పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించి వారికి తోడుగా ఉన్నామని చెప్పడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశంగా చెప్పారు. గ్రామాల్లోని నిరుద్యోగ యువతకు శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. ఇండోసోల్ బీపీసీఎల్ కంపెనీల ఏర్పాటుతో పెద్ద ఎత్తున స్థానికులకు ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ప్రస్తుతం ఇండోసోల్ కంపెనీలో స్థానికులకు 68 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారని, ప్రతి నెల కూడా యువతీకు శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేలా కంపెనీ ప్రతినిధులతో మాట్లాడినట్లు చెప్పారు. కేవలం భూములు తీసుకున్న కుటుంబాల వారే కాకుండా ఇతరులకు కూడా వారి అర్హత మేరకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఉద్యోగాలు పొందిన వారందరూ కూడా తమ గ్రామాల్లోని మిగిలిన యువతకు అవగాహన కల్పించి వారంతా కూడా శిక్షన పొంది ఉద్యోగాలకు ఇచ్చేలా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రామాయపట్నం పోర్టు ఆధారంగా అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, దీంతో ఈ ప్రాంతం అన్ని రకాలుగా అభివృద్ధి సాధిస్తుందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు. భూములు ఇచ్చిన కుటుంబాలకు ప్రభుత్వం తరుపున ఎప్పుడూ తామంతా అండగా నిలుస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.

**కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ**

2047 స్వర్ణాంధ్ర సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ధష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నారన్నారు. సీఎం అపార అనుభవం, దూరదృష్టితో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులతో పరిశ్రమలు ఏర్పాటుకు పెద్ద పీట వేస్తున్నట్లు చెప్పారు. లోకేష్‌బాబు పాదయాత్ర సమయంలో ఇక్కడి ప్రజలు పనులు లేక దూర ప్రాంతాలకు వలసలు వెళ్ళిపోతున్న విషయాన్ని, ప్రజల కష్టాలు స్వయంగా గమనించి ప్రకాశం జిల్లాను పారిశ్రామిక హబ్‌గా మారుస్తామని ఆనాడే హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు సారథ్యంలో ఈ ప్రాంత రూపురేఖలు సమూలంగా మారి కాకినాడ, విశాఖపట్నం పోర్టుల తరహాలో రామాయపట్నం పోర్టు ప్రాంతం అభివృద్ధి చెందనున్నట్లు చెప్పారు. త్వరలోనే కందుకూరును ప్రకాశం జిల్లాలో చేర్చేందుకు సీఎం హామీ ఇచ్చారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పారు. వేలకోట్లతో చేవూరులో ఇండోసోల్ కంపెనీ పెట్టిన ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కంపెనీ ఏర్పాటుకు భూములిచ్చిన రైతులకు ఈ నియోజకవర్గ ప్రజలు జీవితాంతం రుణపడి ఉంటారన్నారు. స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేట్ ఆధ్వర్యంలో యువతకు శిక్షణిఇచ్చ ఉద్యోగాలు పెద్ద ఎత్తున ఈ కంపెనీలో కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు. పరిశ్రమలు రావడం శుభపరిణామమని, ఈ మెట్ట ప్రాంత యువత బంగారు భవిష్యత్తుకు భద్రతతో కూడిన ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యంగా ఎమ్మెల్యే చెప్పారు. కందుకూరు సబ్ కలెక్టర్ హిమవంశీ మాట్లాడుతూ ఏ దేశంలో చూసినా పోర్టు ఆధారిత పరిశ్రమలు ఉన్న చోటే అభివృద్ధి జరిగిందని చెప్పారు. మన దేశంలో కూడా ముంబాయి, చెన్నై వంటి మహానగరాల అభివృద్ధికి ప్రధాన కారణం అక్కడ ఉన్న పోర్టులేనని చెప్పారు. మన ప్రాంతం కూడా భవిష్యత్తులో మంచి అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. మన కుటుంబానికి మన ఊరికి దగ్గరగా ఉంటూ పని చేసే గొప్ప అవకాశాన్ని స్థానిక యువత సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ పిలుపునిచ్చారు.

**అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలి**

స్థానిక యువతీ యువకులు ఉద్యోగాల కోసం తమ దరఖాస్తులను కంపెనీ కార్యాలయంలో గానీ, కంపెనీ ఈమెయిల్‌కు గాని పంపాలని కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులు సూచించారు. అభ్యర్థుల అర్హతల మేరకు కార్పొరేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తామని వారు ఈ సందర్భంగా చెప్పారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి శిక్షన కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లువారు తెలిపారు. ప్రతి రోజు కూడా నాలుగు గంటల వృత్తి నైపుణ్యం పై శిక్షణ ఇస్తామని ఇండో సోల్ కంపెనీ స్కిల్ డవలప్‌మెంట్ అధికారి భారతి తెలిపారు. కంపెనీ కార్పొరేట్ ప్రొఫైల్‌ను కలెక్టర్, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం అతిధుల చేతుల మీదుగా చేవూరు, రావూరు, కరేడు, ఏలూరుపాడు, గ్రామాల యువతకు ఉద్యగ నియామక పత్రాలను అందించారు. ఇండోసోల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కే.బాలచందర్, కృష్ణన్, బైరెడ్డి రంగారెడ్డి, జిల్లా స్కిల్ డవలప్‌మెంట్ అధికాఇర అబ్దుల్ ఖయ్యూం, కంపెనీ వివిధ భాగాల ప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, స్థానిక గ్రామాల యువతీ, యువకులు రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే ఆదర్శంగా నెల్లూరు గణేష్ ఘాట్ నిమజ్జన ఏర్పాట్లు



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 20, ప్రభాతవార్త :** నేడు నెల్లూరు నగర కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ రూమ్‌లో గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై కమిషనర్, ఆర్ డి ఓ , వివిధ శాఖల అధికారులతో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే మాట్లాడుతూ గణేష్ ఘాట్ లో గణేష్ నిమజ్జనానికి ఒక చక్కటి ప్రణాళికతో సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ వారి సలహాలను తీసుకుకొని ముందుకు సాగుతున్నమన్నారు. గత ఏడాది జరిగిన చిన్న చిన్న పొరపాట్లు ఈ ఏడాది జరగకుండా సరిచేసుకుంటూ ఈ సంవత్సరం గణేష్ నిమజ్జనాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తామని చెప్పారు. మంత్రి నారాయణ గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపుతున్నారని మంత్రి సహకారంతో గణేష్ ఘాట్ లో ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వివరించారు. పై కార్యక్రమంలో సింహపురి గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బయ్యా శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు సురేంద్ర రెడ్డి, కొండపల్లి శ్రీనివాస్, పిట్టి సత్య నాగేశ్వర రావు, వేలూరు మహేష్, ఉచ్చి భువనేశ్వర్ కుమార్, హర్షవర్ధన్, మహేష్, కాకు మురళి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, శివ కుమార్, నారా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారామపురం తహసిల్దారు సస్పెండ్



**సీతారామపురం ఆగష్టు 20 ప్రభాతవార్త** సీతారామపురం మండలం తహసిల్దారు పి.వి కృష్ణారెడ్డిని సస్పెండ్ చేస్తు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఉత్తర్వులు జారీ చేశారు. సీతారామపురంలోని ఓ పొలంకి సంబందించి ఒకరికి బదులు మరొకరికి నిబందనకు విరుద్ధంగా ముటేషన్ చేసిన కారణంగా తహసిల్దారు పి.వికృష్ణారెడ్డిని సస్పెండ్ చేశారు.

❖ ఇటీవల పొలం బాదితులు కలెక్టరేట్‌లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో అర్జీ ఇవ్వగా విచారించిన ఉన్నతాధికారులు పూర్తి విచారణ జరిపి నిబంధనలకు విరుద్ధంగా ముటేషన్ చేశారని గుర్తించి కలెక్టర్‌కి నివేదిక ఇవ్వడంతో ఆయన తహసిల్దారును సస్పెండ్ చేశారు.గతంలో కూడా నకిలీ ఇండ్ల పట్టాలు మంజూరు విషయంపై కలెక్టరికి ఫిర్యాదు వెళ్ళిన విషయం తెలిసిందే.

## మంత్రి ఫరూక్ తో వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ భేటీ

**- వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజ ప్రయోజనానికి ఉపయోగపడే విధంగా చర్యలు**
**- వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి, ఆస్తుల పరిరక్షణ, ముస్లిం ల సంక్షేమం పై చర్చ**
**- రాష్ట్ర వ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ల ఏర్పాటుపై విస్తృత చర్చ**



**నెల్లూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్ర మైనార్టీ శాఖ మంత్రివర్యులు నశ్యం మొహమ్మద్ ఫరూక్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తాడేపల్లి లోని మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిరువురూ వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ముస్లిం లకు సంక్షేమ కార్యక్రమాలపై సవివరంగా చర్చించారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం ల సమాజ భవిష్యత్తుకు మూలస్తంభాలని అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజ ప్రయోజనానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ముస్లిం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ల ఏర్పాటు ప్రణాళికపై విస్తృతంగా చర్చించారు. మహిళలకు వృత్తి ఆధారిత శిక్షణ ఇవ్వడం ద్వారా స్వయం ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అబ్దుల్ అజీజ్ తెలిపారు. ముస్లిం విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా, నూతన విద్య పథకాన్ని తీసుకువచ్చి వారిలో సమర్థత ను పెంచాలని సూచించారు. అన్నిటికి సానుకూలంగా స్పందించిన మంత్రి ఫరూక్ వక్ఫ్ బోర్డ్ అభివృద్ధి కోసం, ముస్లిం ల సంక్షేమం కోసం అన్ని విధాల సహకారం అందిస్తామని తెలిపారు. వక్ఫ్ బోర్డ్ భవిష్యత్తు, మైనారిటీలకు విద్యా ఉపాధి రంగాల్లో అవకాశాలు సృష్టించే దిశగా ముందుకు సాగుదామని భరోసా కల్పించారు.

## వేములపాటి అజయ్‌తో వేమిరెడ్డి భేటీ



**నెల్లూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త -వైద్యం** టిబ్కో చైర్మన్; జనసేన నేత వేములపాటి అజయ్‌ను బుధవారం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పలువురు టీడీపీ నాయకులతో కలిసి ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఇరువురు నేతల మధ్య పలు ముఖ్య అంశాలపై చర్చ సాగింది. నెల్లూరు నగరంలో మంత్రి నారాయణ నేతృత్వంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ఇతర సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

## ఆదమరిస్తే అంతే సంగతులు : దేవాదాయ శాఖ మంత్రి వర్యా పట్టించుకోండి



**సంగం ఆగష్టు 20 ప్రభాతవార్త** సంగం మండలంలోని జెండాదిబ్బ మజారా పడమటి అరవపాళెం ప్రజలు ప్రయాణాలు చేయాలంటే ప్రాణాలు గొప్పెట్లో పెట్టుకొని ప్రయాణాం సాగిస్తున్నారు. పడమటి అరవపాళెం సదరన్ చానల్ గట్టుపక్కనే ఉందే. అయితే గ్రామానికి ఎదురుగా ఆర్అండ్‌బి రోడ్డుకి సదరన్ చానల్‌పైన బ్రిడ్జి లేకపోవడంతో మరోగట్టుపైన ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని పెద్దలు,పిల్లలు ప్రయాణాలు సాగిస్తున్నారు. స్కూల్ బస్సులు నిదనంగా కిలో మీటర్ తిరిగి హైవేలోకి రావాల్సిన పరిస్థితి.వర్షాకాలం వస్తే రోడ్డు జరుతుంది. ఏమాత్రం కనురెప్పపాటు పడితే బస్సు కాలువలో పడిపోవల్సిందే. బస్సులో అంతా చిన్ని పిల్లలే. కాలువ లోతో సుమారు తాడి చెట్టు లోతు ఉంటుంది. సదరన్ చానల్ కోవూరు నియోజకర్గం పరిధిలోకి వస్తుంది. గ్రామం ఉండేది ఆత్మకూరు నియోజకరగం పరిధిలోని సంగం మండలంలో. సదరన్ ఛానల్ చైర్మన్‌యే పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ కూడా! గతంలో ఉన్న ప్రభుత్వాలకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోలేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. దేవాదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణరెడ్డి పట్టించుకొని పడమటి అరవపాళెం ఎదురుగా సదరన్ చానల్‌పైన బ్రిడ్జి మంజూరు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ఒక్కసారి అధికారులు కూడా దీనిని పరిశీలించాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎవ్వరు అధైర్యపడోద్దు నూతన ఉత్సాహంతో ముందుకు వెళదాం



**మనుబోలు ఆగష్టు 20 ప్రభాతవార్త** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని విజయవాడలో మనుబోలు వైకాపా నాయకులు కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి, జట్ల కొండూరు నుండి ఆవుల బ్రదర్స్ బుధవారం కలిశారు. కాకాని విడుదలైన సందర్భంగా ఆయన ప్రతి నాయకులను మనస్ఫూర్తిగా పలకరించారు. మునుపటి ఉత్సాహం సంతోషంతో ఆయన ప్రతి కార్యకర్తను పలకరించారని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యకర్తలు ఎవ్వరు అధైర్యపడ వద్దని రాబోయే రోజులు తమవేనని ధైర్యంగా ఉండాలని అన్నారు. అదే విధంగా మనుబోలు మండల రాజకీయాలు గురించి అడిగి తెలుసుకున్నారు. మునుపటి లాగానే ప్రతి కార్యకర్తను నాయకులను పలకరించడం గమనార్హం అన్నారు. ఏదిఏమైనప్పటికి కాకాణి జైలు నుండి విడుదల కావడం వైకాపా శ్రేణులలో నూతన ఉత్సాహన్ని కలిగిస్తుందన్నారు.

## సీతారాంపురం తహసీల్దార్ సస్పెండ్



**నెల్లూరు కలెక్టరేట్, ఆగష్టు 20, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా సీతారాంపురం మండలం తహసీల్దార్ పివి కృష్ణారెడ్డి పై జిల్లా కలెక్టర్ ఆనంద్ సస్పెన్షన్ వేటు జారీ చేశారు మండలంలోని వెబ్ ల్యాండ్ అవకతవకలు పాల్పడిన ఆరోపణలు రావడంతో తహసీల్దార్ పీవీ కృష్ణారెడ్డి పై సస్పెన్షన్ వేటు వేయడం జరిగింది.

## దాసరపల్లి వద్ద కారు బోల్తా ఇద్దరి గాయాలు



**ఉదయగిరి, ఆగష్టు 20, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని దాసరిపల్లి వద్ద మంగళవారం అర్ధరాత్రి దుత్తలూరు నుంచి ఉదయగిరి వెళ్లే ఎన్‌హెచ్ 665 జాతీయ రహదారి మార్గంలో దాసరపల్లి వద్ద జాతీ య రహదారి పక్కన బుధవారం ఉదయం ఒక కారు బోల్తా పడింది. ఈ ప్రమాదంలో బసినేనిపల్లి చెందిన ఇద్దరు వ్యక్తులకు గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. కారు కూడా స్వల్పంగా దెబ్బతింది. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## ఉదయగిరి నియోజకవర్గ రాజకీయ నాయకులతో సమీక్ష సమావేశం



**ఉదయగిరి, ఆగష్టు 20, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలోని తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఉదయగిరి నియోజకవర్గంలో 2,41,742 మంది ఓటర్లు ఉన్నట్లు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి ఏ.మురళి వెల్లడించారు. ఈ సందర్భంగా ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 8 మండలాల రాజకీయ నాయకులతో సమీక్ష నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే ఫారం ఏడు మరణించిన వ్యక్తుల పేర్లు తొలగించాలని ఫారమ్ 6 ఓట్లు చేర్పించాలని బీఎల్ఓలతో ప్రతి నెల సమీక్ష సమావేశం నిర్వహించాలని ఆయన తెలిపారు. టీడీపీ మండల కన్వీనర్ బయన్న యాదవ్ బొజ్జ నరసింహులు, ఎస్సీ సెల్ నాయకులు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్లలో ప్రమాణాలను పాటించండి కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 20, ప్రభాతవార్త:** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని ఏడు అన్న క్యాంటీన్లలో సూచించిన ప్రమాణాలను తప్పనిసరిగా పాటించి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ క్యాంటీన్ నిర్వాహకులను ఆదేశించారు. స్థానిక పాత మున్సిపల్ కార్యాలయం అన్న క్యాంటీన్ ను కమిషనర్ బుధవారం సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యత, ప్రమాణాలను పరిశీ లిం చారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అన్న క్యాంటీన్లలో చల్లటి, సురక్షిత తాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచాలని, టోకెన్ విధానం ద్వారా మాత్రమే ప్రజలకు ఆహారాన్ని అందించాలని క్యాంటీన్ నిర్వాహకులకు సూచించారు. నిర్దేశించిన మోతాదు నాణ్యమైన ఆహారం అందించాలని, క్యాంటీన్ ప్రాంగణాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆహారం ప్లేట్లు, ఇతర వంట సామాగ్రిని క్రమం తప్పకుండా పరిశుభ్రంగా ఉంచుకొని, విచ్చేసే ప్రజలతో సాదరంగా మెలగాలని సిబ్బందికి సూచించారు. ప్రతిరోజు క్యాంటీన్ కు విచ్చేసి ఆహారం స్వీకరిస్తున్న వారి సంఖ్య, సరఫరా చేస్తున్న ఆహారం మోతాదు, తదితర వివరాలను ఎప్పటికప్పుడు క్యాంటీన్ల వారీగా నివేదిక అందించాలని కమిషనర్ నిర్వాహకులకు సూచించారు. అనంతరం స్థానిక పరమేశ్వరి నగర్ ప్రాంతం ప్రధాన మార్గంలోని చికెన్ షాపులను కమిషనర్ తనిఖీ చేసి నిర్దేశించిన ప్రమాణాలను ఉల్లంఘించిన కారణంగా షాపులకు జరిమానాలు విధించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్య ధోరణి పునరావృతమైతే దుకాణాలను మూసివేస్తామని కమిషనర్ వారిని హెచ్చరించారు.

## హనుమంత సేవపై వెంకయ్య స్వామి



**వెంకటాచలం, ఆగష్టు 20, ప్రభాత వార్త:** ఆరాధన ఉత్సవాలు భాగంగా బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువ జాము నుంచి స్వామివారికి అభిషేకము, సుప్రభాత సేవ గోపూజ నిర్వహించారు. ఆలయాన్ని సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించి పూలతో తీర్చిదిద్దారు. మంగళ వాయిద్యాలు మేళ తాళాలు నడుమ స్వామి వారిని అత్యంత వైభవంగా హనుమంత సేవ పై ఆశీనులు చేసి గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవం ముందు మహిళలు కోలాటాలు నిర్వహించి, ఓం నారాయణ, ఆది నారాయణ అంటూ భక్తులు ముందుకు సాగారు. హనుమంత సేవ సేవకు శ్రీ సుదులగుంట నాగార్జున రావు శ్రీ హేమలత ఉభయకర్తలుగా వ్యవహరించారు. భక్తులకు అన్న దానం ఎస్.శశిధర్ నిర్వహించారు

**రాత్రి వైభవంగా హంస వాహన సేవ** రాత్రి నిర్వహించనున్న హంస వాహన సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారిని పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి హంస వాహన సేవ పై ఆసీనులు చేసి గ్రామంలో విహరించారు. దారి పొడుగునా మహిళలు స్వామి వారికి కర్పూర నీరాజనం సమర్పించారు. ఉదయము రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి నిర్వహించు ఆదిగురువు కూచిపూడి కళానిలయం గురువు సురేష్ శిష్య బృందం చె కూచిపూడి మరియు భక్తి నృత్యాలను ఏర్పాటు చేసారు

**ఆరాధన ఉత్సవాల్లో** చిన్న శేషవ వాహన సేవ ఉదయం 10 గంటలకు ఉభయకర్తలుగా సిహెచ్. శ్రీధర్(నెల్లూరు), వై.నరసింహ రావు(సౌత్ రాజు పాలెం), యెన్ .సుబ్బరాజు(కుల్లూరు రాజు పాలెం), దిలీప్ కుమార్ రెడ్డి(నెల్లూరు) రాత్రి నిర్వహించనున్న గజవాహన సేవకు శ్రీ డి.వి నాయుడు, అరుణమ్మ(ఆమంచర్ల) ఉభయకర్తలగా వ్యవహరించునున్నారు

## వైభవంగా పల్లకి సేవ



కోవూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో స్వామివారి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూలంగి సేవ, పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా గాదిరాజు సుబ్బరామయ్య, శేషమ్మల జ్ఞాపకార్థం గాదిరాజు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్తలు దండి సురేష్ దంపతులు, కుటుంబ సభ్యులు , భక్తులు ఉన్నారు.

## మాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి - హాస్పిటల్ అభివృద్ధి కమిటీకి నర్సింగ్ స్టాఫ్ వినతిపత్రం



**నెల్లూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త** -వైద్యం నెల్లూరు జీజీహెచ్‌లో విధులు నిర్వహిస్తున్న మేల్ నర్సింగ్ స్టాఫ్‌పై పీజీలు, జూనియర్ డాక్టర్లు దాడి చేశారని, ఈ ఘటనపై జిల్లా అధికారం యంత్రాంగంతో పాటు హాస్పిటల్ అభివృద్ధి కమిటీ స్పందించి తగిన న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ కాంటాక్ట్ స్టాఫ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ నేతలు జీజీహెచ్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ మడవర్తి శ్రీనివాసులు సభ్యులు దారా మల్లికి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా స్టాఫ్ నర్స్ స్ట్రగుల్ కమిటీ నేతలు మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ సాయంత్రం 6.45 సమయంలో మేల్ స్టాఫ్ నర్స్‌గా పని చేస్తున్న జేసీ వెంకటయ్య పై పీజీలు, జూనియర్ డాక్టర్లు దాడి చేశారని, ఈ ఘటన నర్సింగ్ సిబ్బందిలో భయాన్ని సృష్టించిందన్నారు. కొన్ని అనివార్య ఘటనలను మనసులో పెట్టుకుని వెంకటయ్యపై దాడి చేశారని హెడ్ నర్సు శాంతి అడ్డం తీయబోగ ఆమెను కూడా దుర్భాషలాడారని ఇది ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంటాక్ట్ స్టాఫ్ నర్సెస్ స్ట్రగుల్ కమిటీ నేతలు సత్యవతి, రూతు తదితరులు పాల్గొన్నారు.

## సైదాపురంలో ప్రపంచ దోమల దినోత్సవం



**సైదాపురం, ఆగష్టు 20, ప్రభాతవార్త** సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సిబ్బంది ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ బుధవారం ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా వైద్యులు జనార్దన్ మాట్లాడుతూ మలేరియా, డెంగీ, ఫైలేరియా, చికెన్‌గునియా పలు వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి శ్రావణి, సూపర్‌వైజర్లు పద్మ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించండి



**సైదాపురం, ఆగష్టు 20, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో పోషకాహార లోపంతో ఉన్న పిల్లలను గుర్తించి వైద్య పరీక్షలు చేయించాలని రాపూరు సీడీపీఓ సునంద తెలిపారు. స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయం సమీపంలో ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకంపై అంగన్‌వాడీ కార్యకర్తలతో ఆమె బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సున్నా నుంచి ఐదు సంవత్సరాల పిల్లలో మల్టీన్యూట్రిషియన్‌తో బాధపడుతున్నారు. దీని వలన సాధారణ పెరుగుదల, అభివృద్ధి దెబ్బతింటుందని ఆమె తెలిపారు. పిల్లల పోషకాహార లోపాన్ని తొలగించడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేస్తుందని, వెంటనే వారిని గుర్తించాలని ఆమె తెలిపారు. అలాగే 3నుండి 6సంవత్సరాల పిల్లలకు గ్రేస్ స్కూల్, ప్రధానమంత్రి మాతృత్వ వందన వయోజన పథకంపై ఆమె పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైదాపురం-డేగపూడి రోడ్డును వెంటనే నిర్మాణం చేపట్టాలి



**సైదాపురం, ఆగష్టు 20, ప్రభాతవార్త** సైదాపురం- డేగపూడి రోడ్డు దారుణంగా ఉందని వెంటనే పనులు ప్రారంభించి రోడ్డు వేయాలని ఏఐఎస్‌ఏ స్టూడెంట్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ సాహెబ్‌భగవత్ సర్దార్ సఫీహరన్ తెలిపారు. మండల పరిధిలోని కలిచేడు బస్టాండ్ ప్రాంతంలో బుధవారం నిరసన తెలుపుతూ ఆర్టీసీ బస్సులను ఆపి ప్రయాణికుల ద్వారా సంతకాలు సేకరించారు. ఈసందర్భంగా సఫీ హరన్ మాట్లాడుతూ రోడ్డు గుంతలమయంతో ఉండటంతో ప్రయాణికులు, గర్భిణీ స్త్రీలు, విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయమై ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి ఎన్ని సార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా స్పందించాలని సఫీ హారన్ అన్నారు. అతని వెంట విద్యార్థులు, స్థానికులు ఉన్నారు.

## గణేష్ విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసిన భగత్ సింగ్ గణేష్ కమిటీ



కావలి, ఆగస్ట్ 20, ప్రభాతవార్త: భగత్ సింగ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వద్ద బుధవారం ద్వితీయ సంవత్సరం గణేష్ విగ్రహ ప్రతిష్టకు భూమిపూజ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు కంధ్లగుంట మధుబాబు నాయుడు, అధ్యక్షులు సిద్దు, ఉపాధ్యక్షులు ఆలా శ్రీను, దేవరకొండ శ్రీనివాసులు, విక్రమ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కమిటీ సభ్యులు అన్సర్, బాబి, శ్రీనివాసులు, సురేంద్ర, రామకృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు

## రెక్కీ నిర్వహించింది ఎమ్మెల్యే కృష్ణారెడ్డిని అంతమొందించడానికే



**కావలి, ఆగస్ట్ 20, ప్రభాత వార్త:** జలదంకి మండలం అన్నవరం క్వారీ వద్ద మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు రెక్కీ నిర్వహించింది కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డిని అంతమొందించడానికేనని తెలుగు దేశం, బీజేపీ, జనసేన నాయకులు తెలిపారు. బుధవారం కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి, బిజెపి, జనసేన నేతలు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నవరంలోని క్వారీ వద్దకు ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి వస్తున్నారన్న సమాచారం అందుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి వారి అనుచరులను, ఇంటి మనుషులను, రౌడీ షీటర్ లను పురమాయించి డ్రోన్ల సాయంతో వెతకడం ప్రారంభించారని అన్నారు. ఎమ్మెల్యే ఎక్కడున్నాడో తెలిస్తే దాడి చేయడానికి సులభం అవుతుందని డ్రోన్లను వాడటం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే సిబ్బంది డ్రోన్లను కనిపెట్టి వారిని అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. వారిని అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించడం జరిగిందని, పోలీసులకు కొందరు దొరకగా, మరికొందరు పారిపోవడం జరిగిందన్నారు. మైనింగ్ తవ్వకాలను తెలుసుకోవడానికి డ్రోన్ వినియోగించామని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి చెప్పటం హాస్యాస్పదమన్నారు. అనుమతి లేకుండా ప్రైవేట్ స్థలాల్లో డ్రోన్ల వినియోగం తప్పు కాదా? అని ప్రశ్నించారు. గత వైసీపీ ప్రభుత్వంలో దాడులు, దోపిడీ తప్ప మరేమి లేదన్నారు. ఎన్టిఆర్ విగ్రహం కూల్చి వేత నుండి అమృత్ పైలాన్ విధ్వంసం వరకు అన్నీ కూల్చివేతలేనన్నారు. గ్రావెల్, ఇసుక దోపిడీ తప్ప గతంలో అభివృద్ధి లేదన్నారు. గంజాయి వనంగా కావలి ని మార్చేశారని అన్నారు. ప్రస్తుతం ఏడాది లోనే ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ఆయనపై హత్యాయత్నానికి ఒడిగట్టారని అన్నారు. దళితులను మాజీ ఎమ్మెల్యే పావుగా వాడుకుంటున్నారని, దళితులను కేసుల్లో ఇరికిస్తూ ఆయన మాత్రం హాయిగా నిద్రిస్తున్నారని తెలిపారు. హత్యాయత్నానికి పూనుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలని కావలిలో ప్రశాంత వాతావరణ నెలకొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ తట్టపర్తి వాసు, తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ మహిళా అధ్యక్షురాలు అర్షియా బేగం, కంధ్లగుంట మధుబాబు నాయుడు, తిరివీధి ప్రసాద్ దావులూరు దేవకుమార్, ఎల్లంటి వెంకటేశ్వర్లు, జనిగర్ల మహేంద్ర యాదవ్, జనసేన కావలి పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయి విటల్, బీజేపీ జిల్లా నాయకులు బెల్లంకొండ మాల్యాద్రి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై హత్యాయత్నానికి పాల్పడిన వారిని శిక్షించాలి




**కావలి, ఆగష్టు 20, ప్రభాతవార్త:** కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పై హత్యాయత్నానికి పాల్పడిన వారిని కఠి నంగా శిక్షించాలని కావలి రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు కావలి ఎంపీడీవో కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బుధవారం కావలి రూరల్ మండల టిడిపి నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన నినాదాలు చేసి మా ట్లాడారు కవలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి కి సంబంధించిన జలదంకి మండలం అన్నవరం గ్రామంలోని క్రషర్ నందు కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి సంబంధించిన అనుచరులు డ్రోన్ కెమెరాలు పెట్టి మారణాయుధాలతో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ని హతమార్చాలని రెక్కీ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు ఇలాంటి సంఘటనలు కావలి చరిత్రలో ఎప్పుడు జరగలేదని ఈ విధంగా బీభత్సాలు సృష్టించడం జరిగిందని తెలియజేశారు కావలి నియోజకవర్గం ప్రశాంతమైనటువంటిదని గడిచిన సంవత్సర కాలంలో ఎమ్మెల్యే దగుమాటి కావలి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని తెలియజేశారు ఎమ్మెల్యే కి మంచి పేరు ఎక్కడ వస్తుందోనని ఇలాంటి దుర్మార్గాలకు పూనుకోవడం మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డికి మంచి పద్ధతి కాదన్నారు గత వైసిపి పాలన అంత రౌడీయిజం దౌర్జన్యాలతో నియోజకవర్గ ప్రజలను భయ భ్రాంతులకు గురి చేయ డం జరిగిందన్నారు ప్రస్తుతం ఎమ్మెల్యే దగ్గుబాటి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి హత్యా యత్నాలకు పాల్పడుతున్నారని తెలియజేశారు ఎమ్మెల్యే దగుమాటి పై హత్యాయత్నానికి ప్రయత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండలం టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట్రావు, టిడిపి నాయకులు సురే జయశ్రీ, సురే శ్రీనివాసులు రెడ్డి, చింతం బాబుల్ రెడ్డి, మక్కి శ్రీహరి , ఉప్పల శ్రీనివాసులు, గుంటూరు మల్లికార్జున, సోమయ్యగారి రాంబాబు, గుర్రం సునీల్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు రాపూరుకు వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కోఆర్డినేటర్ సజ్జల రాక

**రాపూరు, ఆగష్టు20 ప్రభాతవార్త** వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణా రెడ్డి గురువారం రాపూరు రానున్నట్లు ఆ పార్టీ నేతలు బుదవారం తెలిపారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల శాసనమండలి సభ్యుడు మేరిగ మురళీధర్ తండ్రి మేరిగ ఆనంద రావు ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. దీంతో ఆయనను పరమార్శించేందుకు గురువారం సజ్జల రామకృష్ణా రెడ్డి రాపూరులోని మేరిగ నివాసానికి రానున్నట్లు వారు తెలిపారు.

## అల్లూరులో ప్రతాప్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**అల్లూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త:** కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు హత్యా ప్రయత్నం చేసేందుకు ప్రయత్నించినందుకు నిరసనగా అల్లూరులో ప్రతాప్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మను బుధవారం అల్లూరు మండల టిడిపి. బిజెపి. జనసేన శ్రేణులు దగ్ధం చేశారు. ముందుగా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి అల్లూరు పాత బస్టాండ్ వరకు కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతాప్ కుమార్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు సోమశిల ప్రాజెక్ట్ డిస్ట్రిబ్యూటర్ ఛానల్ వైస్ చైర్మన్. బీద గిరిధర్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గం లో శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి తట్టుకోలేక మాజీ శాసనసభ్యులు ప్రతాప్ కుమార్ రెడ్డి అనుచరులు ఎమ్మెల్యే పై హత్యాయత్నం చేసేందుకు ప్రయత్నించడం దారుణం అని గుండా రాజకీయాలను తెలుగుదేశం పార్టీ సహించదని ఎమ్మెల్యే వెంట మేమంతా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సామంతుల పరంధామ రెడ్డి. మేడ కృష్ణారెడ్డి. పలగాటి శ్రీనివాసులు రెడ్డి. రేబాల శంకర్ రెడ్డి. బండి శ్రీనివాసులు రెడ్డి. రామిశెట్టి కృష్ణ చైతన్య. ఏలూరు సుధాకర్ రెడ్డి. కలికి శేఖర్ రెడ్డి. పోలిశెట్టి. ఊటు శ్రీకాంత్ రెడ్డి. పాపన బోయిన రత్నయ్య. షేక్ ఇస్మాయిల్ . నజీర్ భాష. ఎస్.కె ఖదీర్. తోట శ్రీహరి. బిజెపి మండల అధ్యక్షుడు చెంతాటి కృష్ణమోహన్. మల్లికార్జున్ సింగ్. జనసేన నాయకులు కత్తుల విజయ్. బాబాయ్ తదితరులు పాల్గొన్నారు

## రాజకీయంగ ఎదుర్కోలేకనే కావలి ఎంఎల్ఎపై హత్యాయత్నం జలదంకి టిడిపి నేతలు



**జలదంకి, ఆగష్టు 20, ప్రభాతవార్త:** క్రిందిస్థాయినుంచి అంచెలంచెలుగు ఎదిగి కావలి నియోజకవర్గంలో మహామహులు సాధించలేని మెజారిటి సాధించి, అనతికాలంలోనే కావలిని అభివృద్ధిపదంలో నడిపిస్తున్న ఎంఎల్ఎ దగుమాటి వెంకటకృష్ణారెడ్డికి వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేక ఇకమనకు పుట్టగతులుకూడ వుండవన్న జలసితో కావలి మాజి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తన అనుచరు లలొ హత్యాయత్నానికి పదకంరచించాడని జలదంకి తెలుగుదేశం నేతలు ఆరోపించారు. బుధవారం స్థానిక ఒకళ్యాణమండపంలో వారు విలేఖర్ల సమావేశం ఏర్పాటుచేసి దీనిపై మండపడ్డారు. మండలఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య, మాజి టిడిపి మండల కన్వీనర్ చిత్తాబత్తిన మస్తాన్‌రెడ్డి, చినక్రాక ఎంపిటిసి గొర్రిపాటి యలమదారెడ్డి, అన్నవరం ఎంపిటిసి కోర్సిపాటి మాధవరెడ్డి, జలదంకి ఉపసర్పంచ్ కూరపాటి మాలకొండారెడ్డి, మండల కోఆప్షన్‌సభ్యుడు ఎస్‌కె ఫయాజ్, నక్కా మాధవరావు తదితరులు ఈహత్యాయత్న ఘటనపై ఆగ్రులయ్యారు. రామిరెడ్డి తీరుపై నిప్పులు చెరిగారు. మాజలదంకి ప్రజలు అనుకుంటే నీకుపుట్టగతులు కూడా వుండవని హెచ్చరించారు. ప్రశాంతమైన కావలిలో ఫ్యాక్షన్ రాజకీయాలకు తెరలేపుతావా, ప్రజలమనిషి కావ్యా కృష్ణారెడ్డిని అంతమొందించేదానికి ఒడిగడతావా, నీదీఒక బ్రతుకేనా అంటు చీదరించుకున్నారు. నీయిష్టం ప్రజల ఆగ్రహజ్వాలలో కొట్టుకుపోతావ్ అంటు శాపనార్థాలు పెట్టారు. క్వారిలో నిభందనలను అతిక్రమించినట్లు నువ్వు అనుకుంటే దానికి చట్టప్రకారం నడుకో అంతేకాని నీఅనుచరులైన దుండగులను పంపించి ఒక పదకంప్రకారం డ్రోన్లు ఎగురేయడం మారణాయుధాలతో రెక్కీనిర్వహించడం హత్యాపదకంకాక ఇంకేమౌతుందని సూటిగ ప్రశ్నించారు. మండలపరిధిలోని గురురాఘవేంద్ర స్టోన్‌క్రషర్ దగ్గరకు ఎంఎల్ఎ దగుమాటి వస్తారన్న పక్కాసమాచరంతోనే నీఅనుచరునుఈఘాతుకాని ఉసిగొల్పావని కుండబద్దలుకొట్టారు. రాజకీయాలు హూందాగచేయాలికాని వ్యక్తిగత కక్షలు, కార్పణ్యాలతో ఎదగాలనిచూస్తే అదినీపతనానికే దారితీస్తుందన్న సత్యాన్ని గ్రహించాలని అన్నారు. ఈవిదమైన కుతంత్రాలతో చరిత్రలో ఎవ్వరు నిలబడలేదన్న చరిత్రనుకూడ గ్రహించుకోవాలని హితవుపలికారు. ఇప్పటికైన బుద్ధితో మసలుకొని పద్దతిగవుంటే సరేసరి లేదంటే మనుగడకోల్పోతావని హెచ్చరించారు. ఈసమావేశంలో పెద్దసంఖ్యలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

## మాజి ఎంఎల్ఎ ఆయన అనుచరులను వెంటనే అరెస్టుచేయాలి



జలదంకి, ఆగష్టు20, ప్రభాతవార్త: కావలి ఎంఎల్ఎ దగుమాటి వెంకటకృష్ణారెడ్డిపై హత్యాయత్నంకు పదకం రచించిన కావలి మాజి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, రెక్కీనిర్వహించిన ఆయనఅనుచరులను వెంటనే అరెస్టు చేయాలని జలదంకి టిడిపి నేతలు డిమాండ్‌చేశారు. ఈమేరకు బుధవారం వారు ఎస్ఐ లతీఫున్నీషాను కలసి విన్నవించారు. వినతిపత్రం అందజేశారు. ఇది దారుణమైనకుట్రగ అభివర్ణించారు. నినాదాలు చేశారు. డౌన్, డౌన్ రామిరెడ్డి, నీకుతంత్రాలు సాగనివ్వమంటు నినదించారు. ఎస్ఐని కలసినవారిలో ఎంపిపి గోచిపాతల వెంకటరమణయ్య, చిత్తాబత్తిన మస్తాన్‌రెడ్డి కూరపాటి మాలకొండారెడ్డి, కోర్సిపాటి మహదేవరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్, పూనూరు రామకృష్ణారెడ్డి, నక్కా మధవరావు, గోసు ప్రసాద్, శ్రీనివాసులరెడ్డి, వెంకారెడ్డి, తదితరులు

## ఉపాధి పనులపై సిబ్బందితో ఎపిడి సమీక్ష



రాపూరు, ఆగష్టు20 ప్రభాతవార్త మహాత్మాగాంధి జాతియ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై బుదవారం నెల్లూరు డ్వామా ఎపిడి గాయత్రీ దేవి రాపూరు యంపీడీఓ కార్యలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె సిబ్బందితో మాట్లాడుతూ గ్రామీణా ప్రాంతాల లో ఎక్కువ పనిదినాలు వేతనదారులకు కల్పించడంతో పాటు వారికి సరైన వేతనాలు సకాలంలో వచ్చేలా సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. పనులలో ఎటువంటి అవకతకలు లేకుండా పనులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంపీడీఓ మారెళ్ళ భవాని, ఎపిఓ చంద్రయ్య, ఈసి, టిఎలు, పీల్డ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

## అవార్డులు మీకృషి - నిబద్ధతకు ప్రతిబింబం



**నెల్లూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త** -వైద్యం విద్యుత్ భవన్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కార్పొరేట్ ఆఫీస్ తిరుపతి, కలెక్టరేట్ నెల్లూరు నుండి అవార్డులు అందుకున్న అధికారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ అవార్డులు రావడం అంటే అది కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు, మీరు చూపుతున్న పనితనం కృషి, అంకితభావానికి కొలమానం, మరింత బాధ్యతతో నిబద్ధతతో పని చేయాలని నేను ఆశిస్తున్నాను, కష్టపడి పని చేస్తే గుర్తింపు గౌరవం తప్పక లభిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్‌కి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బెనర్జీకి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్ చౌదరి, ఏకే నగర్ సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అశోక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పవన్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అలాగే పరేడ్ గ్రౌండ్‌లో పీఎం సూర్య ఘర్ సోలార్ విద్యుత్ శాఖ స్టాల్‌ను అత్యంత తక్కువ సమయంలో ఆకర్షణీయంగా అందరిని ఆకట్టుకునే విధంగా రూపొందించిన అసిస్టెంట్ ఇంజనీర్లు నశ్రుల్లకి, లక్ష్మీ నారాయణకి ఎస్ఈ ప్రశంసలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ శేషాద్రి బాలచంద్ర, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సోమశేఖర్, పరంధామయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ సునీల్, కిరణ్, మధు, ప్రభాకర్, మునీంద్ర పాల్గొన్నారు.

## కలిమిలి రాంప్రసాద్‌రెడ్డికి పరమార్శ



**రాపూరు, ఆగష్టు20 ప్రభాతవార్త** వెంకటగిరి నియోజకవర్గం వైయస్స్ ఆర్‌సిపి సీనియర్ నేత కలిమిలి రాం ప్రసాద్ రెడ్డిని బుదవారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ, నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డిలు పరమార్శించారు. ఇటీవల రాంప్రసాద్ రెడ్డి భార్య, దక్కిలి జడ్‌పిటీసి సభ్యురాలు కలిమిలి రాజేశ్వరీ మృతి చెందడంతో కలిమిలి నివాసానికి వెల్లిన కురుగోండ్ల రామకృష్ణ, మెట్టుకూరు ధనుంజయ రెడ్డిలు ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె

## అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**కోవూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకునేలా ఆయాలు ప్రత్యేక దృష్టి పెట్టాల ని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో శారద అన్నారు. కోవూరులోని ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం కోవూ రు, కొడవలూరు మండలాలకు సంబంధించిన అంగన్‌వాడీ ఆయాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనీసం ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో 10 మందికి తగ్గకుండా పిల్లలు ఉండేలా చూడాలన్నారు. అదేవిధంగా ప్రతి చిన్నారికి పరిశుభ్రతపై అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా చిన్నారులకు అందించాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా బాధ్యతగా తమకు కేటాయించిన విధులను నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఉమా, సుమిత్ర, , నాగభూషణమ్మ, ఉన్నారు. ,

## స్వచ్ఛ గ్రామాలకు ప్రజలు సహకరించాలి



**కోవూరు , ఆగస్టు 20 ప్రభాతవార్త :** గ్రామాలు స్వచ్ఛ గ్రామాలుగా తయారయ్యేందుకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని డీఎల్‌పీవో డాక్టర్ పి. వెంకటరమణయ్య అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలో బుధవారం జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలోని వారు అందించే చెత్తను తడి చెత్త, పొడి చెత్త రూపంలో మీ ఇంటికి వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలన్నారు. వాటి ద్వారా చెత్త నుంచి సంపద కేంద్రంలో బలవర్ధకమైన ఎరువును తయారు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా చెత్తాచెదారాలను ఎక్కడంటే అక్కడ పడవేయకుండా ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌రావు, తదితరులు ఉన్నారు.

## పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీకి సిద్ధం



**కోవూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించి కూటమి ప్రభుత్వం నూతనంగా పట్టాదారు పాస్ పుస్తకాలను మార్పు చేసి వాటిని రైతులకు అందజేసేందుకు సిద్ధంగా ఉన్నాయి.కోవూరు మండలానికి సంబంధించి 3150 కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు బుధవారం కోవూరు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకున్నాయి. వీటిని ఆయా గ్రామాలకు సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారులకు అందజేసి వాటిని వరుస క్రమంలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి ఫొటోలతో ఈ పాస్ పుస్తకాలు ఉండేవి. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏ రాజకీయ నాయకుడు ఫొటో లేకుండా కేవలం రాష్ట్ర చిహ్నం, పట్టాదారు ఫొటో తప్ప మిగతా ఎటువంటి ఫొటోలు లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం త్వరలో వీటిని పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య తెలిపారు.

## కాకాణి విడుదలతో కార్యకర్తల ఆనందం

### - వేలాదిగా తరలివచ్చిన వైసిపి కార్యకర్తలు



**వెంకటాచలం,ఆగస్టు 20,ప్రభాతవార్త :** మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎట్టకేలకు నెల్లూరు సెంటర్ జైల్ నుండి విడుదల కావడంతో వైసిపి కార్యకర్తలు ఆనందం అంతులేకుండా పోయింది. నియోజకవర్గంలో నుండి జిల్లా నుంచి వేలాదిగా వైసిపి కార్యకర్తలు జిల్లా సెంట్రల్ జైలు వద్దకు చేరుకున్నారు. ఉదయం 10:20 నిమిషాలకు కాకాణి గోవర్ధన్‌రెడ్డి జైల్‌అధికారులు విడుదల చేశారు. కుమార్తె పూజిత, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, ఎమ్మెల్సీలు చంద్రశేఖర్‌రెడ్డి,మేరిగ మురళి, మాజీ ఎ మ్మెల్యే కలివేటి సంజీవయ్య కాకాణికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు. జైలువద్ద నుంచి తన వా హనంలో కాకాణి బయలుదేరగా దారి పొడవు నా వైసీపీ కార్యకర్తలు నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. జిల్లా జైలు వద్ద నుంచి బుజబుజ నెల్లూరు వరకు అధిక సంఖ్యలో కార్యకర్తల కోలాటం నడుమ కాకాణి కోవర్ధన్ రెడ్డి ముందుకు సాగారు. కాకాణి మాట్లాడుతూ అక్రమ కేసులకు జైలుకు కోర్టుకు భయపడే ప్రసక్తే లేదని పోరాటం ఆగదని నాకున్న ఆస్తి సర్వేపల్లి ప్రజలు నియోజకవర్గ ప్రజలు అనితెలిపారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన తమ పోరాటం కొనసాగుతుందని వెల్లడించారు. కోర్టు ఆంక్షలు ఉన్నందువలన కొన్ని విష యాలు మాట్లా డలేమని త్వరలో అన్ని విషయాలు వెల్లడిస్తామని తెలిపారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆట పాటల ద్వారా విద్యాబోధన



**వేగూరు(కోవూరు), ఆగస్టు 20 ప్రభాతవార్త :** ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో ఆట పాటల ద్వారా చిన్నా రులకు విద్యాబోధన అందించడం జరుగుతుందని , దీనిని దృష్టిలో పెట్టుకుని తల్లిదండ్రులు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఇనమడుగు సెక్టార్, వేగూరు కండ్రిగలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం కమ్యూనిటీ బెస్ట్ ఈవెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ప్రభుత్వం ద్వారా వస్తున్న బలవర్ధకమైన పౌష్టికాహారంతో పాటు ఆధార్ శిల పుస్తకం ద్వారా ప్రాథమిక దశ నుంచి చిన్నారులకు మంచి మంచి అలవాట్లు, కథలు, పాటలు , ఆటల ద్వారా విద్యను అందించడం జరుగుతుందని , దీనికి దృష్టిలో పెట్టుకుని తమ చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త రాజ్యలక్ష్మి, ఆయా అన్నపూర్ణ, తల్లులు ఉన్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు





**కోవూరు, ఆగస్టు 20 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో స్వామివారి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు , రుత్వికులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సహస్ర నామార్చన కార్యక్రమాలను సాంప్రదాయబద్ధంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉభయకర్తలు గాది రాజు కుటుంబ సభ్యులు ఈ పూజలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎ. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కర్తలు దండి సురేష్ దంపతులు, కుటుంబ సభ్యులు , భక్తులు ఉన్నారు.

## ఉచిత సీట్లు దరఖాస్తు చేసుకోవాలి



**కోవూరు , ఆగస్టు 20 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని తల్లిదండ్రులు ఆర్‌టీఈ చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతి చదివేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈవో రహీమ్ తెలిపారు. ఈ మేరకు బుధవారం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో తమ చిన్నారులను చేర్చదల చుకున్న వారి తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**వింజమూరు, ఆగస్టు 20, ప్రభాతవార్త** భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ 81వ జయంతి వేడుకలను వింజమూరులో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల కన్వీనర్ జగదీశ్వర్ రెడ్డి జిల్లా కాం గ్రెస్ ఉపాధ్యక్షులు మద్దూరు రాజగోపాల్‌రెడ్డిల ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని సంచార జీవుల నివాసాల మధ్య ఈ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీలకు పేద వర్గాల ప్రజలు అంటే వారికి ఇష్టంగా ఉండేదని, వారి సంక్షేమం కోసం అనేకమైన సంస్క రణలు చేసి వారిని అభివృద్ధి పరిచేందుకు కృషి చేశారన్నారు. అదే విధంగా రాజీవ్ గాంధీ భారతదేశాన్ని శాస్త్ర సాంకేతిక వైపు ముందడుగు వేసేలా ప్రయత్నించిన ప్రధానిగా పేరుపొందారన్నారు. ఆయన కృషి వల్లే భారతదేశం సాంకేతిక రంగంలో విప్లవాత్మక మార్పును సాధించిందని తెలిపారు. అయినా టెలికాం రెవల్యూషన్ ఏర్పాటు చేసి టెలికాం వ్యవస్థలో అనేక మార్పులు తెచ్చారన్నారు. అనంతరం అక్కడ నివాసులకు మిఠాయిలు పంచి పెట్టారు.

## రైల్వే పరంగా బిట్రగుంటను అభివృద్ధి చేయండి



**బిట్రగుంట ఆగస్టు 20 ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్‌లో సాధారణ తనిఖీల్లో భాగంగా బిట్రగుంట రైల్వే స్టేషన్‌కు బుధవారం విచ్చేసిన విజయవాడ డివిజనల్ మేనేజర్ మోహిత్ సోనాంకి బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ స్వాగతంపలికింది. ఈసందర్భంగా రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నూరుద్దీన్. బిట్రగుంటలోని రైల్వే సమస్యలను వినతిపత్రం రూపంలో ఆయన దృష్టికి తీసుకెళ్లారు. బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో జనశతాబ్ది, ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్‌లకు హాల్టింగ్ కల్పించాలని కోరారు. కరోనా సమయంలో ఆగిపోయిన రైళ్లకు క్రూ చేంజింగ్ ( రైలు డ్రైవర్లు గాడ్లు డ్యూటీ మారే ప్రక్రియ బిట్రగుంట్ల ఉండడం) కారణంతో అనధికారికంగా ఆగుతున్న రైళ్లను అధికారికంగా స్టాపింగ్ ఇస్తే బిట్రగుంట రైల్వే స్టేషన్ యొక్క ఆదాయం పెరుగుతుందని, బిట్రగుంట లో ఉన్నటువంటి 600 ఎకరాల రైల్వే స్థలాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ తరఫున వినతి పత్రంలో కోరారు.. సానుకూలంగా స్పందించిన డిఆర్ఎం బిట్రగుంటకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. బిట్రగుంట రైల్వే స్టేషన్ లో స్టేషన్ మాస్టర్ కార్యాలయం, క్రూ చేంజింగ్ డిపో, రన్నింగ్ రూమ్, వివిధ విభాగలను తనిఖీలు నిర్వహించారు. రన్నింగ్ రూమ్ వద్ద చెట్లను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి జి.గోవిందరాజులు,నూకసాని శ్రీనివాసులు, జై భీమ్ అంబేద్కర్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల రవిచంద్ర అభివృద్ధి కమిటీ సభ్యులు ఎస్ కే.జలీల్, అహ్మద్ బాషా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## గణేష్ ఉత్సవాలకు పోలీస్ శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలి



**కావలి,ఆగస్ట్ 20, ప్రభాత వార్త:** గణేష్ నవరాత్రుల సందర్భంగా కావలి పట్టణంలో అనేక గణేష్ మండపాలు ఏర్పాటు కానున్నాయి ఈ పండుగలు శాంతి,భద్రత, సామరస్యంతో జరగాలని పోలీసు శాఖ ఆకాంక్షిస్తోంది.అని కావలి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ యం.డి.పిరోజ్ తెలిపారు ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడారు గణేష్ మండపాల కోసం పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖల అనుమతి తప్పనిసరిగా పొందవలెను, రాత్రి 10 గంటల తరువాత మైక్ వినియోగం నిషేధం, ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా మండపాల ఏర్పాటు చేసుకోవలెను మద్యం సేవించి పండుగల్లో పాల్గొనరాదు,అశాంతి కలిగించే నినాదాలు, పాటలు నిషేధం. నిమజ్జనం సమయంలో పోలీసులు సూచించిన మార్గాలనే వినియోగించాలి, మండపాలలో సీసీ కెమెరాలు, ఫైర్ ఎక్స్టింగ్విషర్ వంటి భద్రతా చర్యలు చేపట్టాలి అలాగే రాత్రి సమయంలో విగ్రహం వద్ద మండప కమిటీకి సంబంధించిన వారెవరైనా తప్పకుండా బస చేయాలి ఇవి ఏర్పాటు చేసుకోని మండపాలకు ఎట్టిపరిస్థితుల్లో అనుమతి ఇవ్వబడ దు,అను మానాస్పదవ్యక్తులు,వస్తువులు గమనిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలి,మండప కమిటీ సభ్యులు పోలీస్ యాప్ లో నమోదు చేసి ఆన్‌లైన్ అనుమతి పొందాలి,విద్యుత్ కనెక్షన్లు సురక్షితంగా ఉండాలి, లూజ్ వైర్లు వాడరాదు,చిన్నారులు, మహిళలు, వృద్ధులు భద్రతగా పాల్గొనేలా చూడాలి నిమజ్జనం సమయంలో వాహనాలను అడ్డదిడ్డంగా నిలపకూడదు. పార్కింగ్ ప్రత్యేక ప్రదేశాల్లోనే చేయాలి, ర్యాలీలు నిర్వహించాలంటే ముందుగానే పోలీసులకు తెలియజేసి, సూచించిన మార్గంలోనే జరపాని ప్లాస్టిక్, గాజు సీసాలు వాడరాదు. పర్యావరణహిత మట్టి విగ్రహాలు వాడాలి, దీపాలు, ధూపాలు జాగ్రత్తగా ఉంచాలి. అగ్ని ప్రమాదం జరగకుండా చూడాలి, మత సామరస్యాన్ని కాపాడాలి,ఇతర మతాల భావాలను గౌరవించాలి, సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు,గందరగోళ పోస్టులు పెట్టరాదు, ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును,విద్యార్థులు, యువత ఆరోగ్యకరమైన సాంస్క ృతిక భక్తి కార్యక్రమాలు మాత్రమే చేయా లి,మండపాలలో తాగునీరు, అత్యవసర వైద్య సదుపాయాలు ఉండాలి, ప్రతి ఒక్కరూ శాంతి ,భద్రత, సామరస్యమే మన ఉత్సవం అనే భావంతో సహకరించాలి, ప్రజలందరూ పోలీసులు ఇచ్చిన సూచనలు పాటించి, గణేష్ పండుగను భక్తి పరవశంతో,శాంతియుతంగా జరుపుకుందాం అని తెలియజేశారు

## కప్పిర రేవతి తల్లి లలితమ్మ ఉత్తర క్రియలకు హాజరైన వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి



**నెల్లూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త - వైద్యం** తెలుగు దేశం పార్టీ మహిళా నాయకురాలు కప్పిర రేవతి తల్లి లలితమ్మ ఈనెల 6న స్వర్గస్తులయ్యారు. బుధవారం సంతపేటలోని తూకుమానుమిట్టలో జరిగిన లలితమ్మ ఉత్తర క్రియలకు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డితో పాటు పలువురు టీడీపీ నాయకులు హాజరయ్యారు. లలితమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కపిర రేవతిని పరామర్శించి ధైర్యం చెప్పారు. తల్లి లేని లోటు తీర్చలేనిదని ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై జింక మృతి



**ఉలవపాడు, ఆగష్టు 20, ప్రభాతవార్త** ప్రమాదంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని జింక అక్కడికక్కడే మృతి చెందింది. ఈ గటన బు బుధవారం తెల్లవారుజామున వీరేపల్లి జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న తెట్టు అటవీశాఖ డీఆర్వో చెన్నయ్య తన సిబ్బందితో చేరుకొని పరిశీలించారు. అనంతరం చనిపోయిన జింకను స్వాధీనం చేసుకొని ఉలవపాడు పశు సంవర్ధకశాఖ ఏడీ సురేష్ నాయుడుతో పోస్టుమార్టం నిర్వహించారు. చనిపోయిన జింకను వీరేపల్లి రోడ్డు పక్కన దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ ఈ ప్రాంతంలో జింకలు, దుంపలు తిరుగుతున్నట్లు తెలిపారు. ఈ ప్రాంత ప్రజలెవరూ వీటికి ప్రాణహానీ తలపెట్టవద్దని వీటిని రక్షించాలని కోరారు. ఎవరైనా హానీ తలపెడితే అటవీ హక్కుల చట్టం ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెన్నయ్య తెలిపారు.

## నూతన రథం నిర్మాణం శంకుస్థాపనలో ఎమ్మెల్యే



**ఉలవపాడు, ఆగష్టు 20, ప్రభాతవార్త** ఉలవ పాడులోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం నాకు చెందిన వందేళ్ళ పాత రథంస్థానంలో నూతన రథనిర్మాణాన్ని బుధవారం నాడు చేపట్టారు. ఈ నూతన రథం తయారీ పూజా కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరై కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఆలయ అధికారులతో కలిసి నూతన రథం నమూనాను పరిశీలించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి ఆలయ నిర్వాహకులు వేద పండితులు, పూర్ణకుంభంతో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని నియోజకవర్గంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. నూతన రథం నిర్మాణానికి సుమారు 80 లక్షలతో నిర్మిస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీరయ్య, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరుతోటి గిరి నాయకులు అంచుపోగు వాసు, అమ్మనబ్రోలు రమేష్, అమ్మనబ్రోలు మాధవ, పెద్దినేని కొండప నాయుడు, ఒగుబోయిన యానాది, మద్దసాని మహేంద్ర, ఖాదర్ భాషా, చింతల సింగయ్య, తొట్టెంపూడి మాల్యాద్రి, దాసరి వెంకటరావు, శివప్రసాద్, పవన్ కుమార్, బాపనపల్లి సుబ్రహ్మణ్యం, సన్నిబోయిన ప్రభావతి, విమలమ్మ, కారసాల శ్రీదేవి, ఒడలంలోని ఇతర గ్రామాల పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ అవశ్యం: డిఎంఅండ్‌హెచ్‌ఓ



**ఆత్మకూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త :** ఆత్మకూరులోని బిసి రెసిడెన్షియల్ గర్ల్స్ హాస్టల్‌ను నెల్లూరుజిల్లా అడిషనల్ డిఎంహెచ్‌ఓ డాక్టర్ ఖాదర్‌వలి సందర్శించారు. జాతీయ నులిపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా బుధవారం మాపప్ డేని నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ ఖాదర్‌వలి మాట్లాడుతూ నులిపు రుగులు ఉండడం వలన రక్తహీనత ఏర్పడి పిల్లలకు అనేక అనారోగ్య పరిస్థితులు ఏర్పడతాయని దీనికి ప్రతి ఆరునెలలకు ఒకసారి ఆల్‌బెండాజోల్ మాత్రలను మింగించడం ద్వారా నులిపురుగులను నివారించవచ్చున్నారు. అనంతరం ఆత్మకూరు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని విజిట్ చేసి వరల్డ్ మస్కిటో డే ప్రపంచ దోమల నిర్మూ లనా దినోత్సవం సందర్భంగా మలేరియా దోమను కనుగొన్న శాస్త్రవేత్త రోనాల్డ్ రోస్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. దోమల ద్వారా వచ్చే వ్యాధుల గురించి సిబ్బందికి వివరించారు.వర్షాకాలం మొదలైందని కావున ఇంటి ప్రదేశాల్లో నీరు నిలవకుండా ఇంటిలోపల కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు లేకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంట్లో తడి పొడి చెత్తను వేరు వేరుగా ఉంచి మున్సిపాల్టీ వ్యాన్ వచ్చినప్పుడు వ్యాన్‌లో వేయాలన్నారు. ఈకార్యక్రమంలో అర్బన్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎస్.కె.అస్మా, హెల్త్ సూపర్‌వైజర్ ఎస్.సుధాకర్, ప్రిన్స్‌పాల్ రమ్యశ్రీ, ఎంపిహెచ్ఎ జి.రవీందర్‌రెడ్డి, ఎంపిహెచ్ఎ, యూపిఎస్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## వాగుపోరంబోకు ఆక్రమణలు తొలగించాలి



**వింజమూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త** మండలం శంఖవరం గ్రామంలో వాగువంక పోరంబోకు భూములను కొందరు ఆక్రమించారని వాటిని తొలగించాలని బుధవారం శంకవరం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు స్థానిక మండల పార్టీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి సొసైటీ చైర్మన్ చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ కలిసి తహ శీల్దార్‌ను కలిసి కోరారు. ఈ సందర్భంగా శం ఖవరం తెలుగుదేశం పార్టీ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు భూమిరెడ్డి నరసింహారెడ్డి నీటి సంఘం అధ్యక్షులు భూమిరెడ్డి పెంచల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు హజరత్‌రెడ్డిలు మాట్లాడుతూ శంఖవరం సర్వే నెంబరు 167-1, 169-2లో కొంత మంది షెడ్లు గడ్డివాములు ఏర్పాటు చేసుకొని ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని వాటిని తొలగించాలని కోరగా దౌర్జన్యానికి వస్తున్నారని ఇప్పటికైనా అధికారులు వాటిని తొలగించి రానున్న వర్షాకాలంలో వాగు వంక పోరంబోకు భూముల్లో నీరు పోయేందుకు వీలు కల్పించాలని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అధికారుల చుట్టూ తిరిగినప్పటికి ఉన్నతాధికారులు ఆక్రమణలు తొలగించాలని మండల స్థాయి అధికారులకు సూచించినప్పటికీ వారు అటు వైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. ఇప్ప టికైనా రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు గ్రామాన్ని సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలించి ఆక్రమణలు తొలగించాలని మండల స్థాయి అధికారులకు సూచించినప్పటికీ వారు అటువైపు కన్నెత్తి కూడా చూడలేద న్నారు .ఇప్పటికైనా రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు గ్రామాన్ని సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలించి ఆక్రమణలు తొలగించాలని మండల స్థాయి అధికారులకు సూచించినప్పటికీ వారు అటువైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు గ్రామాన్ని సందర్శించి వాస్తవ పరిస్థితులను పరిశీలించి ఆక్రమణలు తొలగించాలని కోరుకుంటున్నారు. భోగిరెడ్డి వెంకటరమణారెడ్డి, భూమిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, లింగాలదిన్నె రమణారెడ్డి, బోరెడ్డి దర్శన్‌రెడ్డి, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పక్కా గృహాల నిర్మాణాలలో కేంద్ర నిధుల దుర్వినియోగంపై సిట్ దర్యాప్తు చేపట్టాలి : బీజేపీ నేతల డిమాండ్



**నెల్లూరు అగ్రికల్చర్, ఆగష్టు 20, ప్రభాతవార్త** గృహ నిర్మాణ రంగంలో అవినీతిపై సిట్ దర్యాప్తు జరిపిం చాలని బీజేపీ రాష్ట్ర నేతలు కాకు విజయలక్ష్మి, మిడతల రమేష్, చేనేత ఐక్యవేదిక కన్వీనర్ బుధవరపు బాలాజీ, నెల్లూరు జిల్లా ఎస్సీ నాయకులు ముద్దు శ్రీనివాసులు డిమాండ్ చేశా రు. ఆంధ్రప్రదేశ్‌లో గృహ నిర్మా ణాలకు కేంద్ర ప్రభుత్వ 18 వేల కోట్ల రూపాయలు హౌసింగ్ కార్పొరేషన్‌కు విడుదల చేసిందని పేదల గృహాలు, కాంట్రాక్టర్లు నిర్మిస్తున్న నేపథ్యంలో గృహాలు అసంపూర్ణంగా ఉండగానే ఫైనల్ బిల్లులు చెల్లించారని మిడతల రమేష్ ఆరోపించారు. కాంట్రాక్టర్లు నిర్మించిన లక్ష గృహాలలో మౌలిక వసతులు లేవని, ఈ అసం పూర్తి గృహాలు పేదల నివాసానికి పనికిరావన్నారు. కాంట్రాక్టర్లు 96,500 ఇళ్లకు బేస్‌మెంట్ మేసి 40 వేలు ఆదాయం పొంది నిర్మాణాలు వదిలేశారని వివరించారు. హౌసింగ్ అధి కారులు ఆ నిర్మాణాలను పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వంలో తలుపులు, కిటికీలు, శానిటేషన్ ఎలక్ట్రిసిటీ వాటర్ ట్యాంక్‌లు లేకపోయినా నాలుగు వైపులా పూత పూసి, సున్నం కొట్టి ఫైనల్ బిల్లులు చేసు కున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో లబ్దిదారులు నిర్మించుకున్న ఆప్షన్ వన్ స్కీం లో 5,91,312 ఇళ్ల నిర్మాణం జరిగితే.. ప్రస్తుత ప్రభుత్వంలో 70,745 గృహాలు 12 శాతం నిర్మాణాలు జరిగాయన్నారు. కాంట్రాక్టర్లు నిర్మించి ఆప్షన్ త్రీ స్కీంలో గత ప్రభుత్వంలో 41,866 గృహాలకు ఫైనల్ బిల్లు చెల్లించారు. ప్రస్తుత ప్రభుత్వంలో 62,146 గృహాలను 150శాతం నిర్మాణాలకు ఫైనల్ బిల్లులు చెల్లించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులు సొంతంగా కట్టుకునే గృహాలకు 3,200 కోట్లు ప్రభుత్వం అదనంగా చెల్లించినా, హౌసింగ్ అధికారులు పట్టించుకోనందువలన నిర్మాణాలలో పురోగతి లేదు. ఆప్షన్ వన్‌లో ఆదాయం ఉండదు కాబట్టి హౌసింగ్ అధికారులు ఆప్షన్ త్రీ మీద మాత్రమే దృష్టి సారించారు. ఆప్షన్ త్రీ లో రాష్ట్రంలో 913 మంది కాంట్రాక్టర్లు నిర్మాణాలు చేపడుతుండగా.. హౌసింగ్ అధికారులు ఒకే ఒక కాంట్రాక్టర్ చేత 25 వేల గృ హాలకు పైగా 41 శాతం నిర్మాణాలు చేయించారు. గృహ నిర్మాణాలలో అక్రమాలు అవినీతిపై ముఖ్యమంత్రి కార్యాలయానికి మూడు పర్యాయాలు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. అవినీతి నిరోధక శాఖ, డీజీపీ కా ర్యాలయం దృష్టికి తీసుకెళ్లిన వారు హౌసింగ్ విజిలెన్స్‌కు ఫిర్యాదులు బదలాయిస్తున్నారు. 18 వేల కోట్లు కేంద్ర నిధులు వ్యయం చేశారు. కేంద్ర నిధులు దుర్వినియోగం జరుగుతుండడంపై ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు సిట్‌ను ఏర్పాటు చేసి దర్యాప్తు చేయించాలని నేతలు డిమాండ్ చేశారు.

## పంచాయతీలను సందర్శించిన కావలి డీఎల్‌పీఓ



**వింజమూరు, ఆగష్టు 20, ప్రభాతవార్త** వింజమూరు మండలం కాటేపల్లి చాకలికొండ పంచాయతీలను బుధవారం కావలి డీఎల్‌పీఓ రమణ వింజమూరు ఈవో పీఆర్డీ కే.రామారావుతో కలిసి పంచాయతీలను సందర్శించారు. కేంద్ర రంగ పథకమైన సుమిత్వ కార్యక్రమం అమలు కోసం ఆయన ఆ పంచాయతీలను సందర్శించి పరిస్థితులను గమనించారు. గ్రామాలలో మెరుగైన సాంకేతికతతో కూడిన సర్వే కోసం ఈ కార్యక్రమం జరుగుతుందని సామాజిక ఆర్థిక సాధికారితను స్వీయ సాధికారితను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ఆయన ఆయా పంచాయతీలలో ఉన్న పారిశుధ్యం ఐవీఆర్ఎస్ కాల్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణపై అవగాహన కల్పించి ఎస్‌డబ్ల్యూబీసీ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌పై వింజమూరు పంచాయతీ చేస్తున్న పారిశుధ్య పనులపై 69 ప్లస్ గాను 31- గాను ఉన్నాయని ఈవోపీఆర్డీ కే.రామారావు తెలిపారు. అనంతరం స్వచ్ఛ భారత్ కార్యక్రమంపై పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల కార్యదర్శులు శేఖర్ నరసింహ, సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శింగమనేనిపల్లెలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ



**వలేటివారిపాలెం ఆగష్టు 20 ప్రభాతవార్త,** చ ంద్రబాబు మోసపూరితమైన ఎన్నికల హామీలతో ప్రజలు మోసపోయారని వైసీపీ అధ్యక్షుడు అనుమోలు లక్ష్మీనరసింహం అన్నారు. సూపర్‌సిక్స్ పథకాలతో ప్రజలను వంచించారన్నారు.ప్రభుత్వ విదానాలను ఆయన తప్పుపట్టారు .కందు కూరు వైసీపీ ఇన్‌చార్జీ బుర్రా మధుసూదన్‌యాదవ్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని శింగమనేని పల్లెలో 'బాబుష్యూరిటీ - మోసం గ్యారంటీ' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్యూ ఆర్ కోడ్‌స్కాన్ చేసి ప్రజలు ఎంతనష్టపోయారో వివరించారు.ఇంటింటికివెళ్లి ప్రభుత్వ విదానాలను వివరిం చారు .ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న వైసీపీ నేతలు గుత్తా గోపి,ఇరపని అంజయ్య, చప్పిడి రాధాకృష్ణ,ఆరేటి మాధవరావు, ఎంపీటీసీ చింతలపూడి రవీంద్ర, కంచర్ల కోటయ్య,మద్దాలి రామారా వు,దాస్, మోహన్, టంకం కొండలరావు,ఉన్నం యలమంద, యనమల శ్రీను,ఉన్నం వేణు,ఉన్నం శ్రీను,ఉన్నం చిన్నబ్బాయి,ఉన్నం లింగయ్య, బత్తిన సుబ్బారావు, జాగర్లమూడి రాంబాబు,ఉన్నం సీతారామయ్య,పోనాటి ప్రసాద్, ఘట్టమనేని శ్రీకాంత్,బాష్యం శ్రీను,అత్తింటి శ్రీను, పోనాటి రవి, ఉన్నం దత్తాత్రేయ,ఉన్నం హనుమంతరావు, యనమల నరసింహం, పొట్టేళ్ల కృష్ణయ్యతోపాటు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1 నుండి నూతన బార్ల విధానం



**కావలి,ఆగస్ట్ 20, ప్రభాత వార్త:** వచ్చే నెల ఒకటవ తేదీ నుండి రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ ప్రొబిషన్ కు సంబంధించి నూతన బార్ల ఏర్పాటుకు కొత్త పాలసీని అమల్లోకి తెచ్చిందని కావలి ఎక్సైజ్ ప్రొబిషనల్ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీనివాసులు తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ రూపొందించిన ఈ విధానంపై గత విధానాలు ప్రస్తుత వ్యత్యాసాలు గురించి బుధ వా రం కావలి కార్యాలయంలో ఔత్సాహికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన నూతన విధానంపై ఔత్సాహికులకు పాలసీ వెసులు బాటు పై అవగాహన కలిగించారు. బార్లకు దరఖాస్తు చేసుకునేవారు ఆఫ్లైన్ ఆన్లైన్ పద్ధతిలో చేసుకోవచ్చున్నారు.ఏ 4 విధానంలో కూడా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఒక వ్యక్తి మూడు బార్లకు దరఖాస్తు చేసుకుంటే అతనికి లైసెన్స్ మంజూరు అతని నిర్వహించుకోవచ్చు అన్నారు. దరఖాస్తులు ఈనెల 18 నుండి 26వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపల ఆన్లైన్ ఆఫ్లైన్లో నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. దరఖాస్తులు నెల్లూరు భక్తవత్సల నగర్ ఎక్సైజ్ అండ్ ప్రొబిషన్ కార్యాలయంలో కానీ మరి ఇతర చోట ఆఫ్లైన్ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. దరఖాస్తు ఫీజు 5,10,000 రూపాయలు ఆన్లైన్లోనే చెల్లించాలన్నారు. ఆఫ్లైన్లో ఐదు లక్షల రూపాయలు డిడిని డిస్టిక్ ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ పే నెల్లూరుపేరు మీద చెల్లించాల్సి ఉంటుందన్నారు. మరో 10,000రూపాయలు కమిషనర్ ప్రొబిషన్,ఎక్సైజ్ ఏపి మంగళగిరి పేరు మీద చెల్లుబాటు అయ్యే విధంగా డిడి తీయాలని సూచించారు మిగిలిన వివరాలకు తమ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఎంఇఓగా బాధ్యతలు స్వీకరణ



**జలదంకి, ఆగష్టు20, ప్రభాతవార్త:** జలదంకి నూతన ఎంఇఓ1గా నందనవనం పద్మనాభరావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఇక్కడ పనిచేస్తున్న ఎంఇఓ శ్రీధర్ పదవివరమణ చేశారు.దీంతో కావలి రూరల్ మండలం వట్టూరులో విధులు నిర్వహిస్తున్న పద్మనాభరావును ఇక్కడికి బదిలి చేశారు. ఈ సందర్భంగాఎంఇఓ2 నాగేశ్వరరావు,కార్యాలయ సిబ్బంది నూతన ఎంఇఓకు స్వాగతం పలికి అభినందించారు.

## అక్షర ఆంధ్ర అద్భుత అవకాశం



**బుచ్చి, ఆగస్టు 20, ప్రభాతవార్త** నిరక్ష రాస్యుల జీవితాలలో వెలుగులు నింపడానికి మనకు లభించిన అద్భుత అవకాశం అక్షర ఆంధ్ర అని ఎంపిడిఒ నారాయణరెడ్డి అన్నారు. బుచ్చిరెడ్డిపాళెం ఎపిండిఒ కార్యాలయంలో "అక్షర ఆంధ్ర" కార్యక్రమంపై సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు సాయింత్రం నాలుగు నుండి ఏడు గంటల వరకు అక్షరాస్యత కేంద్రాలు నిర్వహించాల న్నా రు.ప్రతి పది మంది నిరక్ష్య రాస్యులకు ఒక వాలింటరీ ఏర్పాటు చేశామని తెలిపారు. చదవడం రా యడంతోపాటు,ఆర్ధిక అక్షరాస్యత,డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తారన్నారు. వంద రోజులుపాటు జరిగే ఈ కార్యక్రమంలో సంపూర్ణ అక్ష రాస్యులుగా తీర్చి దిద్దుతామని తెలిపారు.ఈ బృహత్తర కార్యక్ర మంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు అయి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగు పూలు పూయించడానికి ప్రతి న పూనాలన్నారు. ఈకార్యక్రమానికి శిక్షకులుగా గండి కోట సుధీర్‌కుమార్ వ్యవహరించి వారికి సమగ్రంగా ఈ కార్యక్రమాన్ని ఎలా నిర్వహించాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ దిలీప్‌కుమార్, సచి వాలయ సిబ్బంది, కమ్యూనిటి మెబిలైజర్లు పాల్గొన్నారు.

## ఆత్మకూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ సభ్యులుగా ఉక్కాల శ్రీనివాసులు



**సంగం ఆగష్టు 20 ప్రభాతవార్త** సంగం మండలం ఉడ్‌హౌస్‌పేట గ్రామానికి చెందిన ఉక్కాల శ్రీనివాసులు ఆత్మకూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటి సభ్యులుగా ఎంపికైయ్యారు. ఈమేరకు ఉన్నతాధికారులు ఉత్తర్వు లు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉక్కాల శ్రీనివాసులు మాట్లాడుతు తనపైన అపార నమ్మకంతో ఆత్మ కూరు అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటి సభ్యులుగా నియమించిన దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనా రాయణరెడ్డికి, టిడిపినాయకులు తాళ్లూరు గిరినాయుడుకి, సంగం మండలం నాయకులకు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. తనకు ఇచ్చిన ఈ బాధ్యతను చిత్తశుద్దితో నిర్వహిస్తానని, రైతుల అభ్యున్నతి కోసం కృషి చేస్తానని తెలిపారు.

## రైతులు ఎన్‌పీసీఐ లింక్ తప్పనిసరిగా చేసుకోవాలి



**సైదాపురం, ఆగష్టు 20, ప్రభాతవార్త** అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి కొన్ని బ్యాంకుల్లో ఎన్‌పీసీఐ లింకు కాకపోవడం వల్ల కొన్ని రికార్డులు పెండింగ్‌లో ఉన్నాయని, రైతులు తప్పనిసరిగా స్థానిక రైతు సేవ కేంద్రానికి వెళ్లి వ్యవసాయ సహాయకులను సంప్రదించి వారి యాప్ ద్వారా బ్యాంకు ఎన్‌పీసీఐ లింకు చేసుకునే అవకాశం ఉందని రైతులందరూ తప్పనిసరిగా చేయించుకోవాలని నెల్లూరు ఏడీఏ శ్రీదేవి తెలిపారు. మండల పరిధిలోని లింగస ముద్రం, రామసాగరం గ్రామంలో మండల వ్యవసాయాధికారిణి హైమావతి బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శ్రీదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగసముద్రం గ్రామంలో రైతులు వేసిన నిమ్మ తోటలను ఆమె పరిశీలించి నిమ్మలో సాగు మెలుకువలు గురించి రైతులకు వివరించారు. అలాగే ప్రభుత్వ పథకాలు, ఈ పంట నమోదు, అన్నదాత సుఖీభవ పథ కాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల సొసైటీ అధ్యక్షుడు అమ్మినేని సుబ్రహ్మణ్యం నా యుడు, వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జైలు నుండి మాజీ మంత్రి కాకాణి విడుదల



**నెల్లూరు క్రైం, ఆగష్టు 20, ప్రభాతవార్త:** గత 85 రోజులుగా జిల్లా కేంద్ర కారాగారంలో పలు కేసుల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బుధవారం జైలు నుండి విడుదలయ్యారు. సోమవారం ఉన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసినప్పటికీ, ఉత్తర్వులు జైలు చేరడంలో ఆలస్యం కావడంతో మంగళవారం విడుదల కావాల్సిన కాకాణి ఎట్టకేలకు బుధవారం విడుదల అయ్యారు. విడుదల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకున్న ఆస్తి ప్రజల అభిమానమేనని, జిల్లా కేంద్ర కారాగారం లోపల అందరూ వైసీపీ వారేనని అన్నారు. జైలు అంటే భయపడాల్సి న అవసరం లేదని, చంద్రబాబు నాయుడు దయవల్ల జైల్లో వైసిపి వారితో ఎక్కువ సమయం గడిపే అవకాశం వచ్చిందనిఅన్నారు. హైకోర్టు బెయిలు మంజూరు చేసిన తర్వాత కూడా ఉద్దేశ పూర్వకంగానే విడుదల ఆలస్యం చేశారని ఆరోపించారు. తన కోసం మంగళవారం సాయంత్రం ప్రజలు వచ్చారని, బుధవారం ఉదయం కూడా వచ్చారు ప్రజల అభిమానం మర్చిపోలేనిదని భావోద్వేగానికి గురయ్యారు. జిల్లాలో రెండు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన వ్యక్తిని ఇన్ని రోజులు జైల్లో ఉంచడం చరిత్రలో ఇదే మొదటిసారని పేర్కొన్నారు. తనపై 6 సోషల్ మీడియా కేసులు పెట్టారని, ఓట్లు వేస్తే లిక్కర్ ఇస్తా అని తాను చెప్పానంటూ హాస్యాస్పదంగా లిక్కర్ కేసులను నమోదు చేశాని ఆరోపించారు. జైల్లో వేసినంత మాత్రాన మనోధైర్యం కోల్పోలేదని, తాను ఆరోగ్యంగానూ మానసికంగా ధైర్యంగానూ ఉన్నట్లు పేర్కొన్నారు. సోమిరెడ్డి, ఆయన కొడుకు చేసే తప్పులను కచ్చితంగా ఎత్తిచూపుతానని స్పష్టం చేశారు.

## పోలీస్ కాలనీ పార్క్ ప్రహరీ గోడ ప్రారంభం



**నెల్లూరు రూరల్, ఆగష్టు 20, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30వ డివిజన్‌లో 40 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పోలీస్ కాలనీ పార్క్ ప్రహరీ గోడను మంగళవారం టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ రిజర్వు మరియు పార్క్ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చొరవతో ప్రహరీ గోడలు నిర్మించడం వందల కోట్లు విలువైన ప్రజల ఆస్తిని కాపాడిన శుభపరిణామం అని అభిప్రాయపడ్డారు. అలాగే కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఒక సంవత్సరంలోనే 30వ డివిజన్‌లో రూ.6.53 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని ఆయన తెలిపారు. నెల్లూరు రూరల్ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. ఈ ప్రయాణంలో శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారికి ఎల్లవేళలా ప్రజల ఆశీస్సులు ఉండాలి" అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్, పొంగూరు నారాయణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మన్నేపల్లి రఘు, కో క్లస్టర్ ఇంచార్జ్ పల్నాటి మస్తాన్ నాయుడు, 30వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు అత్తివరపు యానాదయ్య, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## "స్మార్ట్ స్ట్రీట్ బజార్" ప్రాజెక్టు పనులు వేగవంతం

## కమిషనర్ వై.ఓ నందన్





**నెల్లూరు కార్పొరేషన్, ఆగష్టు 20, ప్రభాత వార్త:** వీధి వ్యాపారుల ఆర్థిక అభ్యున్నతి కోసం పైలెట్ ప్రాజెక్టు కింద చేపడుతున్న "స్మార్ట్ స్ట్రీట్ బజార్" ప్రాజెక్టు పనులను వేగ వంతం చేసి త్వరితగతిన ప్రజలకు అందుబా టులోకి తెస్తామని నగరపాలక సంస్థ కమిష నర్ వై.ఓ నందన్ తెలిపారు. నెల్లూరు నగర పాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో స్మార్ట్ స్ట్రీట్ బజార్ లబ్దిదారులు, మెప్మా విభాగం అధికారులతో సమీక్ష సమావేశాన్ని బుధవారం నిర్వహించారు.కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు నారాయణ ఆలోచనలతో స్థానిక మైపాడు రోడ్డు జాఫర్ సాహెబ్ కెనాల్ ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న స్మార్ట్ స్ట్రీట్ బజార్ పైలెట్ ప్రాజెక్టును అన్ని విభాగాల అధికారుల సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయనున్నామని తెలిపారు. స్మార్ట్ స్ట్రీట్ బజార్ దుకాణాలను అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులకు కేటాయించి, విభాగాల వారీగా ఉన్న దుకాణాలు ఒక ప్రాంతంలోనే అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వాటిలో ముఖ్యంగా సాలిడ్ ఫుడ్, లిక్విడ్స్, రెడీమేడ్, ఫ్యాన్సీ, ప్రొవిజన్స్, ఇతర ఆరువిభాగాలకు సంబంధించి దుకాణాల ఏర్పాటుకు అనుమ తించామని తెలిపారు. దుకాణాల నిర్వహణలో నెల్లూరు నగర పాలక సంస్థ నిర్దేశించిన ప్రమాణాలను తప్పనిసరిగా నిర్వాహకులు అందరూ పాటించాలని కమిషనర్ సూచించారు. నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కనకాద్రి, సెక్రటరీ శ్రీలక్ష్మి, మెప్మా విభాగం ఏ. ఓ.సుధాకర్, ఎన్.జి.ఓ.మిశ్రా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిడిగుంట అరుణకు 14 రోజులు రిమాండ్

**నెల్లూరు క్రైం, ఆగష్టు 20, ప్రభాతవార్త:** ఇంటి యజమానిని చంపుతామని బెదిరించిన కేసులో కోవూరు పోలీసులు నిడిగుంట అరుణను బుధవారం జిల్లా రెండో అదనపు కోర్టులో హాజరు పరచగా వచ్చే నెల 3 తేదీ వరకు 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. అనంతరం అరుణను ఒంగోలు జైలుకు తరలించారు. ఇదే కేసులో ముద్దాయిలుగా ఉన్న పల్లం వేణు, అంకెం రాజా, శీరం ఎలీషాలను జిల్లా కేంద్ర కారాగారానికి తరలించారు. ఇటీవల జిల్లా జైలులో యావజ్జీవ ఖైదీగా ఉన్న శ్రీకాంత్ అనే ఖైదీకి పేరోల్ లభించడం, దీని వెనుక అరుణ హస్తం ఉండడంతో ఆమె ఒక్కసారిగా అందరి దృష్టిలో పడ్డారు. అనంతరం ఆమెపై పలు ఆరోపణలతో పాటు ఫిర్యాదులు కూడా వెల్లువెత్తాయి.

## డిగ్రీ సెమిష్టర్ ఫలితాల్లో రావూస్ విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు,ఆగస్టు20 ప్రభాతవార్త– విద్య** విక్రమసింహపురి యూనివర్శిటీ విడుదల చేసిన డిగ్రీ 4వ సెమిష్టర్ ఫలితాల్లో నగరంలోని స్థానిక రావూస్ డిగ్రీ కళాశాల విద్యార్ధులు ప్రతిభ కనపరిచి సత్తాచాటారు. బిఎస్సీ విభాగంలో బి.సంద్య 100శాతం తో యూనివర్శిటీ ప్రథమర్యాంకును కైవశం చేసుకున్నారు. బిబిఏ విభాగంలో ఐ.గీతిక 99శాతం, డిసిఏడేటా సైన్స్‌లో పి.జబీనా 99శాతం, డిసిఏ కంప్యూటర్స్‌లో ఎస్.లక్ష్మీప్రియ 97శాతం, బికాం కంప్యూటర్స్‌లో పూజిత 97శాతం, డిఎస్సీ కంప్యూటర్స్‌లో పి.ప్రత్యూష92శాతం సాధించి సత్తా చాటారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్ధులకు స్థానిక కళాశాలలో బుధవారం అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వై.కోటేశ్వరరావు, డైరెక్టర్ వై.శివసంకేత్‌లు పాల్గొని విద్యార్ధులకు పుష్పగుచ్చాలను అందించి అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతు తమ విద్యార్ధులు డిగ్రీ ఫలితాల్లో యూనివర్శిటీ టాపర్లుగా నిలువటం సంతోషంగా ఉందన్నారు. ఇందుకోసం కష్టపడిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్ధుల తల్లిదండ్రులు తమపై పెట్టు కున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని, భవిష్యత్‌లో మరింత ఉత్తమ ఫలి తాలు సాధించేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల సిఈఓ ఎన్.శివారెడ్డి, విభాగాధిపతులు, ప్రిన్సిపాల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## డ్రోన్ కెమెరాలతో హత్యలు చేయడం సాధ్యమా



**కావలి, 20 ఆగస్టు ప్రభాత వార్త:** డ్రోన్ కెమె రాలతో హత్యలు చెయ్యడం సాధ్యమా అని, సామాన్య వ్యక్తులకు ఆత్మహత్యలు చెయ్యడం కుదురుతుందా అని వైసీపీ నాయకులు ప్రశ్నించారు. బుధవారం కావలి వైఎస్ఆర్సిపి కార్యాల యంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో, వైసీపీ ముఖ్య నాయకులు కావలి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, వాణిజ్య విభాగ అధ్యక్షులు కనమర్లపూడి నారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పందిటి కామరాజు, జిల్లా కార్యదర్శి గంధం ప్రస న్నాంజనేయులు , మైనార్టీ సెల్ నాయకులు నాయబ్‌రసూల్, రాష్ట్ర తోళ్ళ పరిశ్రమఅభివృద్ధి సమస్త మాజీ డైరెక్టర్ పరుసు మా ల్యాద్రి, వైకాపా మాజీ మండల పరిషత్ అధ్యక్షురాలు పి. మహేశ్వరి, వైకాపా బోగోలు మండల కన్వీనర్ మద్ది బోయిన రఘు, వైకాపా మత్స్యకార సంఘ నాయకులు శ్రీను, ఈకార్యక్రమం లో పాల్గొని వారు మాట్లాడారు. మంగళ వారం జలదంకి మండలం అన్నవరం గ్రామంలోఉన్నటువంటి కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డికి సంబంధించిన మైన్స్ లో డ్రోన్స్ కెమెరాతో వీడియోలు చిత్రీకరించడానికి వెళ్లిన, వైకాపా కార్యాలయంలో పనిచేస్తున్న వేణు, వినోద్ అనే ఫోటో గ్రాఫర్ ను అక్రమంగా హత్యాయత్నం కేసులో ఇరికించడం దారుణమన్నారు. వారు వీడియోలు చిత్రీకరించడానికి వెళ్ళింది వాస్తవమేనని, అక్రమ మైనింగ్ లు చేస్తున్న పరిస్థితుల్లో వారిని స్వయంగా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పంపించారని,వారే స్వయంగా నిన్న ఓ మీడియాకు ఇచ్చిన డిబెట్ ట్ లో తెలియజేశారన్నారు 2009 నుండి రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి రాజకీయాలు ప్రస్తావన ప్రారంభమైందని, అప్పటినుండి వారు రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా కావలి పట్టణాన్నికావలినియోజకవర్గాన్ని పాలించారని గతంలో ఎన్నడూ లేనటువంటి విష సంస్కృతిని నేడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిరోజు ఒకటిన్నర సంవత్సరం నుండి అక్రమ కేసులు ,రౌడీయిజం,గుండాయిజం తో కావలి నియోజక ప్రజలు విసిగి వేసారి పోయారన్నారు.10 సంవత్సరాలు ఎమ్మెల్యేగా చేసిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డిప్రతాప్ కుమార్ రెడ్డి ఏనాడు ఇటువంటి దుశ్చర్య లకు పాల్పడలేదన్నారు. 2006 లో ఎంపీపీగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన కావ్య కృష్ణారెడ్డి జూన్ 11న అప్పటి ప్రభుత్వంలో ఏ విధమైన కార్యక్రమాలు చేశారో ప్రజలందరికీ గుర్తుందన్నారు. గతంలో రౌడీయిజం కిడ్నాప్లు చేయడం వారికి పరిపాటేనన్నారు. అన్యాయంగా మాజీ ఎమ్మెల్యే పై హత్యాయత్నం కేసును నమోదు చేయించడం ఎంతవరకు సమంజసమా అన్నారు. ప్రస్తుతం ఒకటిన్నర సంవత్సరం నుండి, గ్రావెల్ మాఫియా,సముద్రపు ఇసుక, రేషన్ బియ్యం సరఫరా, చెరువులను, కొండలను తిప్పలనుసైతం, వదిలిపెట్టకుండా పట్టపగలే దోపిడీ చేస్తున్నారని, వాటిపై వార్తలు రాస్తే మీడియాను, విలేకరులను సైతం విడిచిపెట్ట కుండా వారిపై అక్రమ కేసులు బనాయించి,జైలుకు పంపించిన ఘనత కావ్య కృష్ణారెడ్డికే దక్కుతుందన్నారు., గతంలో ఎమ్మెల్యేలుగా ఉన్న కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి , కలికి యానాదిరెడ్డి, ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి, మాగుంట పార్వతమ్మ, బీద మస్తాన్ రావులు కావలి నియోజకవర్గం ఇటువంటి చర్యలు జరగలేదని కావ్య కృష్ణారెడ్డి కావలికి అరంగేట్రం చేసిన తర్వాత ఇటువంటి నీచమైన చర్యలకు పాల్పడుతు న్నారని, రక్త చరిత్ర ఎలా ఉంటుందో వీరి పరిపాలన చూస్తే అర్థమవుతుం దన్నారు., మాజీ ఎమ్మెల్యే రామి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పరిపాలనలో ఎన్నో పథకాలు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానిదన్నారు. దానిని తీసుకువచ్చిన ఘనత మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిఅని తెలిపారు ఆస్తుల్ని ధ్వంసం చేయటం, భయపెట్టి,వైసిపి పార్టీలో ఉన్న నాయకులను తమ పార్టీలోకి ఫిరాయింపులు చేయించు కోవడం చేస్తున్నారని తెలిపారు. 123 ఎకరాలు కబ్జా చేశారని, ఆయనపై అభియోగం చేశారని, కావలి దోచుకున్నారనిఅభియోగం చేశారు. ఎక్కడ కూడా ఇప్పటి వరకు ఒక్కటి నిరూపించిన దాఖలాలు లేవన్నారు. ఆయనపై తప్పుడు కేసులు బనాయించి, అక్రమ కేసులు బనాయించి, రాష్ట్రంలోనూ మరియు కావలి పట్టణంలోనూ ఈ విధమైన చర్యలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తున్నారన్నారు.నిన్న జరిగిన అన్నవరం మైనింగ్ వద్ద హత్య చేయడానికి పన్నాగం పన్నారని, రెక్కీనిర్వహించారని కట్టుకథలు అల్లి,డ్రామాలు చేసి,పోలీసు వ్యవస్థను అదుపు లోకి పెట్టుకొని, చట్టాన్ని వారి చేతిలోకి తీసుకొని చందమామ కథలు చెబుతున్నారన్నారు, ఎమ్మెల్యేను హత్య చేయడానికి వారు పన్నాగం పన్నారన్నారు. వారిపై కేసు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం? అని, డ్రోన్ కెమెరాలతో హత్యలు ఎవరైనా చేస్తారా అధికారులు కూడా తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని ప్రజల పట్ల ప్రజలకు విశ్వాసముగా సేవ చేయాలని వారు కోరారు.రాజకీయాలు రాజకీయ నాయకులు వస్తూపోతూ ఉంటారు, కానీ ప్రజలకు శాశ్వతమైన సేవ చేసే వారే నిజమైన ఉద్యోగస్తులని, అధికారులు దీనిని గ్రహించి, ముఖ్యంగా పోలీసు వ్యవస్థ దృష్టిలో పెట్టుకొని,ప్రజలకు సహకరించాలన్నారు.తప్పుడు కేసులు అక్రమ కేసులకు స్వస్తి చెప్పాలన్నారు. కావలి ముసునూరు మర్రిచెట్టు సంఘంలో జరిగిన మనీ స్కామ్ లో జరిగిన అవకతవకలపై ప్రశ్నించినందుకు 100 కోట్లకు పైగా స్కామ్ జరిగిందని,ప్రజల సొమ్ము స్వాహా చేశారని, మాజీ ఎమ్మెల్యే దానిని ప్రజల ముందుకు తీసుకు వచ్చారన్నారు. అప్పటి నుండి చిన్న బాబు వద్ద నుండి సదరు ఎమ్మెల్యే గారికి చివాట్లు పడడం వల్ల వారు చేసిన అవినీతి బహిర్గతం అవడం వల్ల వారికి మానసికంగా వారు ఆందోళన చెంది ఈ విధమైన దుశ్చర్యలకు పాల్పడుతున్నారన్నారు, మొన్నటికి మొన్న తుమ్మలపెంట ప్రాంతంలో పైలాన్ ను వారి కార్య కర్తలే ధ్వంసం చేసి, దానిని కూడా వైకాపా ఖాతాలో వేశారన్నారు. మాజీ మంత్రి గౌతమ్,రెడ్డి,మరియు అనిల్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించినటువంటి ఆ యొక్క శిలాఫలకాన్ని పైలాన్ని వైకాపా వారు ధ్వంసంచేయాల్సిన అవసరం లేదని వారికివారేదానిని ధ్వంసం చేసి, దానిని కూడా మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పై రుద్దటం ఎంతవరకు సమంజసం? అ న్నారు. ఇటువంటి దుశ్చర్యలన్నీ ప్రజలు గమనిస్తున్నారని,ప్రజలు కూడా తెలుసుకొని వీరికి సరైన సమాధానం చెప్పాలని, స్వాతంత్ర సమరంలో ఏవిధంగా ఆనాడు పోరాటం చేశారు అదే స్ఫూర్తితో మేము ఈరోజు రాష్ట్రం కోసం రాష్ట్ర ప్రజల కోసం కావలి పట్టణం కోసం నియోజకవర్గ కోసం మేము కూడా స్వాతంత్ర సమరయోధులుగా పనిచేసే వైసిపి ప్రభుత్వాన్ని మరల తిరిగి గెలిపించుకొని పునర్ నిర్మించుకుంటామని అందుకు ప్రజలందరూ కూడా సహకరించాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతూ ప్రస్తుత కూటమి చేస్తున్నటువంటి హైడ్రామాలను తిప్పి కొట్టారు గతంలో ఇక్కడ ఉన్నటువంటి వారే నేడు మరల ఆ పార్టీలో చేరి కావాలని డ్రామాలు క్రియేట్ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు



**కావలి, ఆగస్టు 20 ప్రభాత వార్త :** కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని అడ్డు తొలగిం చుకోవాలని ముందస్తు ప్రణాళికతో డోన్ కెమెరా తో రెక్కి నిర్వ హిం చారాని కావలి డి.ఎస్.పి శ్రీధర్ వెల్లడించారు.. కావలి డిఎస్పీ కా ర్యాలయంలో బుధవారం విలేక రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా దుతూ జలదంకి మండలం గట్టు పల్లి గ్రామంలోని శ్రీగురు రాఘ వేంద్ర స్టోన్ క్రషర్ వర్ద కు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మంగళవారం వస్తారని సమాచారంతో ఇస్తారపు వేణు, గోళ్ళ వినోద్ కుమార్, దామెర్ల శ్రావణ్ కుమార్, ఆత్మకూరు రాజేష్, శాసన సభ్యులు ప్రత్యర్థి అయిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి ప్రమేయం తో మరి కొంతమంది రిక్కీ నిర్వహించి మారణ ఆయుధాలతో దాడులకు పాల్పడ్డారని ఆయన తెలిపారు. అడ్డువచ్చిన సిబ్బంది పైన కత్తులతో, రాళ్లతో దాడులు చేసి పారిపోయారన్నారు. ఈ మేరకు క్రషర్ మేనేజర్ సొంగ ఏడుకొండలు జలదంకి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగిందన్నారు ఇందులో ఏ 1 అయిన ఇస్సా రపు వేణు, ఏ 2 గోళ్ళ వినోద్ కుమార్ ను బుధవారం జలదంకి మండలం జమ్ములపాలెం వద్ద అరెస్టు చేయడం జరిగిందన్నారు, మిగిలిన వారిని సహకరించిన వారిని కూడా త్వరలో అరెస్టు చేయడం జరుగుతుందన్నారు.ఈ సమావేశం లో కలిగిరి ఎస్సై ఉమాశంకర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## కలెక్టరేట్లో కారుణ్య నియామకాలు



**నెల్లూరు కలెక్టరేట్, ఆగష్టు 20, ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్‌ఓ హుస్సేన్ సాహెబ్ తమ ఛాంబర్‌లో ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తూ మరణించిన వారికుటుంబ సభ్యులకు కారుణ్య నియామ కాలుకింద, ముగ్గురుకు , నియామక పత్రాలు అందించారు. వీరిలో బి.మీనాక్షి భర్తపేరు దివంగత, బి.హేమంత్ కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్, శ్రీకా ళహస్తి మండలం విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గ్రేడ్‌గా నియమితులయ్యారు. రెవెన్యూ శాఖకు కేటాయించబ డ్డారు, పి.నిరోషా, భర్త పేరు దివంగత వై.రమేష్, పోలీస్ కానిస్టేబుల్ ఆఫీస్ సబార్డినేట్‌గా నియమితు లయ్యారు,పశుసంవర్ధక శాఖకు కేటాయించబడ్డారు, ఎ.చరణ్ వెంకట తేజ, తండ్రి పేరు దివంగత ఎ.చెంచు రత్నం, డ్రైవర్, ఏపిఎస్‌ఆర్‌టిసి సంక్షేమ, విద్యా సహాయకుడిగా నియమితులయ్యారు. సాంఘిక సంక్షేమ శాఖకు కేటాయించబడ్డారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ హుస్సేన్ సాహెబ్‌తో పాటు ఏవో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జీవనోపాధులలో ఫార్మ్, నాన్ ఫార్మ్ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహణ

**- డి.ఆర్.డి.ఎ పీడీ నాగరాజ కుమారి**




**నెల్లూరు కలెక్టరేట్, ఆగష్టు 20, ప్రభాతవార్త** డిఆర్.డి.ఎ కార్యాలయంలోని మీటింగు హాలులో నెల్లూరు డివిజన్ పరిధిలోని 15 మండలాలకు సంబంధించిన ఏ పీ ఎంలకు, సిసి లతో డిఆర్డిఏ పీడి నాగరాజ కుమారి సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో డి.ఆర్.డి.ఎలో జరిగే ముఖ్యమైన కార్యక్రమాలైనటువంటి బ్యాంకు లింకేజి, ఉమెన్ ఎంటర్ ప్రెన్యూర్, జీవనోపాధులలో ఫార్మ్,నాన్ ఫార్మ్ కార్యక్రమాలపై, ఉన్నతి, స్త్రీనిధి, ఐబి,ఫిషరీస్ కార్యక్రమాలపై సిసి వారీగా, మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు.లక్ష్యాలను నిర్దేశించడం జరిగింది. ఈ సమావేశానికి జేడీ ఫిషరీస్ , జిల్లాలోని అందరు డిపియంలు, 15 మండలాల ఏపీఎంలు, సీసీలు హాజరు కావడం జరిగింది.

## అట్టహాసంగా గునుకుల జన్మదిన వేడుకలు - నగర వ్యాప్తంగా సేవా కార్యక్రమాల నిర్వహణ



**నెల్లూరు,ఆగస్టు20 ప్రభాతవార్త–విద్య** జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, నగర పర్యవేక్షకులు , కోర్ కమిటీ సభ్యులు గునుకుల కిషోర్ జన్మదిన వేడుకలను బుధవారం ఆయన అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు,వీరమహిళలు, పుర ప్రముఖుల ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించా రు.ఈ సందర్భగా నగరంలోని అనేక ప్రాంతాల్లో అన్నదాన,రక్తదాన, వస్త్రదాన, కార్యక్రమాలతోపాటూ రోడ్‌షోస్, భారీ కేక్‌కటింగ్ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ఇందులోభాగంగా నగరంలోని స్థానిక చిల్డ్రన్స్‌పార్కు రోడ్డులో 300 మంది పేద మహిళలకు వస్త్రాలను పంపిణీచేశారు. అలాగే ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. గాంధీ బొమ్మ సెంటర్‌లో భారీకేక్‌ను కట్‌చేసి,డిజే , భాణాసంచాలతో సంబరాలుచేసుకుని రోడ్ షో నిర్వహించారు. అలాగే గాంధీబొమ్మ సెంటర్‌లో ఏర్పాటుచేసిన భారీ కటౌట్ అందరిని విశేషంగా ఆకట్టుకుంది. నోవాబ్లడ్ బ్యాంక్ లో ఆయన అభిమానులు రక్తదారం చేశారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు తన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనపై అభిమానంతో సేవా కార్యక్రమాలు చేపట్టిన అందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. జనసేన పార్టీలో క్రమశిక్షన కలిగిన నాయకునిలా ఉంటూ ఇంతమంది ఆదరాభిమానాలను సంపాదించుకోవటం చాలా సంతోషంగా ఉందని, నగరలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే అండగా ఉంటామని హామీ ఇచ్చారు. నగర వాసుల ఆదరాభిమానలు మరువలేనివన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలు సుభిక్షంగాఉన్నారని తెలిపారు. రానున్న రోజుల్లో నగరవాసులకు మరింత చేరువయ్యేందుకు కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి, కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు ఏటూరి రవికుమార్, ప్రముఖ వైద్యులు డాక్టర్ పోకల రవి, ప్రశాంత్‌గౌడ్, వీరమహిళలు నందని, శాంతికలంల, కృష్ణవేణి, డివిజన్ ఇంచార్జ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## మూడు మండలాల పిఎసిఎస్ ఛైర్మన్‌ల ప్రమాణాస్వీకారంలో మెట్టుకూరు



**రాపూరు, ఆగష్టు20ప్రభాతవార్త** నియోజకవర్గ కేంద్రమైన వెంకటగిరిలో బుదవారం జరిగిన వెంకటగిరి, బాలయాపల్లి, డక్కిలి మండలాల ప్రాధమిక వ్యవసాయ సహాకర సంఘాల ఛైర్మన్‌ల ప్రమాణా స్వీకారం కార్యక్రమంలో నెల్లూరు సెంట్రల్ బ్యాంకు ఛైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణతో కలసి పాల్గొన్నారు. మెట్టుకూరు ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ సూచనల మేరకు నియోజకవర్గంలోని వెంకటగిరి, డక్కిలి, బాలాలయపల్లి, రాపూరు, సైదాపురం, కలువాయి మండాలకు సొసైటీ ఛైర్మన్‌లను నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన సొసైటీ ఛైర్మన్‌లుగా భాద్యతలు స్వీకరించిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ, వెంకటగిరి నియోజకవర్గం పార్టీ పరిశీలకుడు జన్ని రమణయ్య, డిసియంఎస్ ఛైర్మన్ గంగోడి నాగేశ్వర రావు యాదవ్, తదితరులున్నారు.

## సంగం పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఇన్‌ఛార్జీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఖాదర్‌వలి



**సంగం ఆగష్టు 20 ప్రభాతవార్త** సంగం పిహెచ్‌సిని జిల్లా ఇంచార్జి వైద్యాధికారి ఖాదర్ వలీ ఆకస్మికంగా తనీఖి చేశారు. దోమల నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంచార్జి జిల్లా వైద్యాధికారి ఖాదర్ వలి ఈ సందర్భంగా మాట్లాడుతు ఆడ అనాఫిలియస్ దోమ కుట్టడం వలన మలేరియా వ్యాప్తి చెందుతుందని ఈవిషయాన్ని డాక్టర్ సర్ రోనాల్డ్ రాస్ కనుగొన్నారని ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సంగం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అశోక్, సూపర్‌వైజర్ స్టాఫ్, మరియు వైద్యసిబ్బంది పాల్గొన్నారు.